


# సూర్య

దినపత్రిక

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 27 డిసెంబర్ 2025 - పేజీలు 12





## ప్రభుత్వ పథకాల అమలులో

# బ్యాంకర్ల పాత్ర కీలకం

- ❖ జిల్లాలో గతంతో పోలిస్తే రుణాల మంజూరులో మూడు నుంచి నాలుగు రెట్లు వృద్ధి
- ❖ రుణాల మంజూరులో ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరు అద్భుతం ❖ ప్రైవేటు బ్యాంకులు పనితీరు మెరుగుపరుచుకోవాలి
- ❖ డీసీసీ, డీఎల్ఆర్ఎస్ సమావేశంలో గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్ల పాత్ర చాలా కీలకమని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రుణాలు మంజూరు అయ్యేలా బ్యాంకర్లు పనిచేయాలని గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శు క్రవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో బ్యాంకర్ల జిల్లా సంప్రదింపులు కమిటీ సమావేశం (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం (డీఎల్ ఆర్ఎస్) సమావేశంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. సమావేశంలో ఎజెండాకు సంబంధించి కౌలు రైతు రుణాలు, పశుసంవర్ధక శాఖ ద్వారా పశుపోషణకు రుణాలు, ప్రాధాన్యత రంగాలు విద్యా రుణలు, ఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాలకు ఒన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్ప్రెన్యూర్ రుణాలు, పీఎం ముద్ర యోజన, పి యంఈజిపి, పీఎం స్వానిధి, కిసాన్ డ్రోన్స్, పీఎం విశ్వకర్మ, పీఎంఎఫ్ఎంఈ తదితర పథకాలకు సంబంధించి రుణాల మంజూరుకు జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలు, బ్యాంకులవారీగా సాధించిన లక్ష్యాలపై కేంద్రమంత్రి బ్యాంకర్లతో, అధికారులతో

2లో



## రాష్ట్ర గవర్నర్‌కు

# ఘన స్వాగతం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పెదనందిపాడుకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులు ఘన స్వాగతం పలికారు. పెదనందిపాడులో సుప్రీమ్ కోర్టు విశ్రాంత న్యాయమూర్తి లావు నాగేశ్వర రావు గృహానికి సతీసమేతంగా గవర్నర్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డి.ఎస్.పి భానోదయ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2026లోపు పెన్షనర్లు

# లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

– జిల్లా ఖజానా అధికారి యం.చంద్రశేఖర్ రెడ్డి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సంచాలకులు, ఖజానా,లెక్కలు, మంగళగిరి వారి ఉత్తర్వులు మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ ను 1వ తేదీ జనవరి 2026 నుంచి 28వ తేదీ ఫిబ్రవరి 2026 లోపు మాత్రమే జీవన్ ప్రామాన్ అప్లికేషన్ ద్వారా కానీ జీవన్ ప్రమాన్ ఫేస్ అప్లికేషన్ ద్వారా కానీ సంబంధిత ఉప ఖజానా కార్యాలయము నందు సమర్పించ వలసిందిగా యం.చంద్రశేఖర్

2లో

## విజ్ఞాన్స్ వర్సిటీలో అత్యాధునిక

# పరిశోధనా కేంద్రాలు ప్రారంభం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శాస్త్రీయ పరిశోధనలకు మరింత ఊతమిచ్చే విధంగా రెండు అత్యాధునిక పరిశోధనా కేంద్రాలను ప్రారంభించామని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నానో సైన్స్, ఎనర్జీ మెటీరియల్స్, సెన్సార్ టెక్నాలజీ రంగాల్లో పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో "రామన్ సెన్సర్ సెంటర్", "డాక్టర్ లావు రత్తయ్య సెంటర్ ఫర్ ఎనర్జీ మెటీరియల్స్ (డాక్టర్ లారాసీఈఎం)" కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు.రామన్ సెన్సర్ సెంటర్ (స్మార్ట్ ఇంజినీరింగ్ ఇన్ నానో సైన్స్ ఫర్ ఎమర్జింగ్ రీసెర్చ్) ద్వారా నానో సైన్స్‌ను సాంకేతిక అనువర్తనాలుగా మార్చే దిశగా విస్తృత పరిశోధనలు సాగనున్నాయని చెప్పారు. ఈ కేంద్రంలో ఆధునిక సెన్సా

2లో





## ఏఐ భవిష్యత్తును

# శాసించనుంది

- ఏపీ ఎస్ సి హెచ్ ఈ చైర్మన్ డా.మధు మూర్తి - ఆర్.వి.ఆర్ లో ఘనంగా "కొలరిడో-2025"

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ×) భావనల సృష్టి నుండి స్వతంత్ర నిర్ణయాల వరకూ విస్తరిస్తూ మానవ మేధస్సుతో పోటీ పడగల స్థాయికి చేరుకుందని, ఇది అన్ని రంగాల్లో భవిష్యత్తును శాసించనుందని ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డా. కె. మధుమూర్తి

2లో

# ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్ల పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి



పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ కౌలు రైతు రుణాలు ప్రభుత్వ రంగ బ్యాంకులతోపాటు ప్రైవేటు బ్యాంకులు అందించాలన్నారు. గత సంవత్సరం కంటే ప్రస్తుతం ప్రభుత్వ పథకాలకు రుణాల మంజూరు మెరుగుపడిందని బ్యాంకర్లను అభినందించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో ముందంజలో ఉన్నాయన్నారు. ప్రైవేటు బ్యాంకులు కౌలు రైతు రుణాలతో సహా విద్యా రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలకు రుణాలు మంజూరులో ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న మూడు నెలలు ప్రైవేట్ బ్యాంకులు రుణాల మంజూరులో పనితీరు మెరుగుపరచుకోపోతే, ఆ బ్యాంకుల పేర్లతో సహా ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. సంబంధిత బ్యాంకుల్లో ఉన్న ప్రభుత్వ ఎకౌంట్లో ను , డిపాజిట్లను ప్రభుత్వ రంగ బ్యాంకులకు ట్రాన్స్ఫర్ చేయడం జరుగుతుందన్నారు. స్వానిధికి సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల అప్లికేషన్లు బ్యాంకులకు సమర్పించేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సూర్య ఘర్ కు సంబంధించి వెండర్స్ కు ఇబ్బంది లేకుండా మంజూరు చేసిన రుణాలు బ్యాంకర్లు వెంటనే జమ చేయాలన్నారు. దీనిపై బ్యాంకర్లు, వెండర్లు, విద్యుత్ శాఖ అధికారులతో లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందులు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్లో రైతులు, యువత, మహిళలకు ఉద్దేశించిన అమలు జరుగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు రుణాలు మంజూరు పై సమీక్ష నిర్వహించడం జరిగిందన్నారు. కౌలు రైతు రుణాలు, వ్యాపారాల అభివృద్ధికి, స్వయం సహాయక సంఘాలకు, విద్య రుణాలకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన లక్ష్యాలు, బ్యాంకర్లు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై సమగ్రంగా చర్చించడం జరిగిందని చెప్పారు, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు ముఖ్యంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బిఐ, కెనెరా తదితర బ్యాంకులో అన్ని పథకాలలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో అద్భుతంగా పనిచేస్తున్నాయని ప్రశంసించారు. కానీ ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని, వారి పనితీరు మెరుగుపరుచుకోవాలని మరో మూడు నెలల సమయం ఇచ్చామని, హౌసింగ్ లోన్స్ మరియు ఆటో లోన్స్ వంటి సురక్షిత రుణాలతో పాటు పౌరుల సాధికారత కోసం ప్రభుత్వం నిర్దేశించిన పథకాలకు రుణాలు మంజూరులో ముందంజలో ఉండాలని ఆదేశించామన్నారు. బ్యాంకులలో గుంటూరు ప్రాంతంలో దాదాపు 149 కోట్ల రూపాయల అన్క్లెయిమ్డ్ అమౌంట్‌లు ఉన్నాయని, ఇందులో 120 కోట్లు ప్రజలకు సంబంధించినవని తెలిపారు. ఈ అన్క్లెయిమ్డ్ అమౌంట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించి , అర్హులైన వారిని గుర్తించి, వారికి పంపిణీ చేయాలని సూచించారు. గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం బ్యాంకర్లు ప్రభుత్వ పథకాలకు రుణాలు మంజూరులో మూడు నుంచి నాలుగు రేట్లు ప్రగతి సాధించారన్నారు. కౌలు రైతులకు పంట రుణాలు: గత సంవత్సరం 37 కోట్ల రూపాయలు ఇవ్వగా, ఈ సంవత్సరం రూ.111 కోట్ల ఇచ్చారని, పశుసంవర్ధక శాఖ సంబంధించి, 2000 దరఖాస్తులలో 1400 దరఖాస్తులు, మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు: గతంలో 14 యూనిట్లు ఉండగా, ఇప్పుడు 59 యూనిట్లు, పిఎం విశ్వకర్మ: 2500 దరఖాస్తులలో 1000, కిసాన్ డ్రోన్స్ 48 డ్రోన్‌లకు 48, సూర్యగర్: 7000 దరఖాస్తులలో 3800 మంజూరు చేశారని వివరించారు. విద్యా రుణాలు: 198 కోట్ల రూపాయల లక్ష్యం ఉండగా, కేవలం 49 కోట్ల రూపాయలు (24 శాతం) మాత్రమే సాధించారని, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ వంటి పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు బాగా పనిచేశాయి, ప్రైవేట్ సెక్టార్ బ్యాంకులు మెరుగుపడాలన్నారు, అయినప్పటికీ విద్యార్ణాల మంజూరులో జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందన్నారు. ముద్రా యోజన: గుంటూరులో 684 యూనిట్లు మంజూరు చేయబడ్డాయి, రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడంలో రికవరీ సమస్యలు ఉన్నాయని బ్యాంకర్లు తెలిపారు. ఎస్ఎస్జి సభ్యులతో లింకేజ్ చేయడం, పంట అమ్మకం ద్వారా వచ్చే డబ్బుల్లో కొంత భాగాన్ని రుణ రికవరీకి ఉపయోగించడం వంటి సూచనలు చేశారని, సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి వాటి అమలకు ఉన్న అవకాశాలను పరిశీలించడం జరుగుతుందన్నారు.. విద్యా రుణాలలో తక్కువ పనితీరుకు వీసా సమస్యలు ఒక కారణమని ప్రైవేట్ బ్యాంకులు పేర్కొన్నాయి. అన్క్లెయిమ్డ్ అమౌంట్‌ల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించాలన్నారు. అదేవిధంగా అనర్హులకు రుణాలు మంజూరు చేయకుండా దుర్వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ కేంద్రమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మూడు నెలల క్రితం బ్యాంకర్స్ సమీక్ష నిర్వహించిన తర్వాత ప్రభుత్వ పథకాలకు రుణా మంజూరులో ఓవరాల్ గా 11 శాతం వృద్ధి సాధించడం జరిగింది అన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో ముందంజలో ఉన్నాయని ప్రైవట్ రంగ బ్యాంకుల సైతం రుణాల మంజూరులో పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్ళా మాధవి మాట్లాడుతూ సామాన్యులకు రుణాలతో పాటు ప్రభుత్వ పథకాలకు అందించే రుణాల మంజూరులో బ్యాంకులో ముఖ్య భూమిక పోషిస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాలసీలకు అనుగుణంగా రుణాలు మంజూరు చేస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. కానీ కొన్ని ప్రైవేటు రంగా బ్యాంకులు ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలకు రుణాలు మంజూరులో వెనుకబడి ఉన్నాయన్నారు. సమావేశంలో కేంద్రమంత్రి అందించిన సూచనలు సలహాలను అమలు చేస్తూ రానున్న మూడు నెలల్లో ప్రైవేటు బ్యాంకులు వాటి పనితీరును మెరుగుపరుచుకోవాలని కోరారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్, డీసీఎం ఎస్ జవహర్ మాట్లాడుతూ కేంద్రమంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ ప్రభుత్వ పథకాలకు రుణాల మంజూరు మరింతగా మెరుగుపరిచేందుకు అందించిన సూచనలు అమలకు చర్యలు తీసుకుంటా ఉన్నారు. రానున్న మూడు నెలల్లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రాధాన్యతరంగాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించటం పాటు వాటిని అధిగమించడం జరుగుతుందన్నారు. జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తరఫున పూర్తి సహకారం అందిస్తామన్నారు. సమావేశంలో హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హాసన్ భాషా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా వ్యవసాయ శాఖ జెడిఎ పద్మావతి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీందర్, జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి సత్యనారాయణ, మెప్మా పిడి విజయలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ మహిపాల్ రెడ్డి, నాబార్డ్ డీడీఎం జి శరత్ బాబు, ఆర్బిఐ ఎల్డిఓ నవీన్, ప్రభుత్వ , ప్రైవేటు రంగ బ్యాంకుల ప్రతినిధులు, కంట్రోలర్లు పాల్గొన్నారు.

# ఏఐ భవిష్యత్తును శాసించనుంది






మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నారు. చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబర్ 26 & 27 న రెండు రోజుల పాటూ "కొలరిడో-2025" పేరుతో జరుగుతున్న నేషనల్ లెవెల్ టెక్నికల్, కల్చరల్, & స్పోర్ట్స్ ఫెస్ట్ శుక్రవారం నాడు తొలి రోజున జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిధిగా మధు మూర్తి, ముఖ్యఅతిధిగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆర్. ఐ.వో రవి శంకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు మూర్తి మాట్లాడుతూ... నూతన ఆవిష్కరణలే దేశ ప్రగతికి పునాదులు అని, విద్యార్థులు తమ సాంకేతిక విజ్ఞానంతో సమాజానికి ఉపయోగపడే అద్భుతాలను సృష్టించాలని సూచించారు. జనరేటివ్ ఏ× కొత్త యుగానికి నాంది పలుకుతూ విద్య, పరిశ్రమలు, ఆరోగ్యం, వ్యవసాయం వంటి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఆర్. ఐ.వో వి శంకర్ మాట్లాడుతూ... సమస్యలకు పరిష్కార మార్గాలు చూపే శక్తి ఇంజనీరింగ్ విద్యార్థులకే ఉందని అన్నారు. డిజిటల్ ప్రపంచంలో ఏ× నిరంతరం అభివృద్ధి చెందుతూ జెనరేటివ్ ఏ× రూపంలో మానవ మేధస్సుతో పోటీ పడే స్థాయికి చేరిందని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో జెనరేషన్ ఆల్ఫా సరికొత్త తరమని, స్టార్టప్ సంస్కృతి, ఇన్నోవేషన్, సోషల్ మీడియా ప్రభావం, ఏ× ఆధారిత పరిష్కారాల్లో జెన్ జెడ్.. కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా భవిష్యత్ దృష్టితో ఆలోచనలు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా పాల్గొన్న యువ నటీనటులు నందు, యామిని భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దే ప్రధాన వేదిక కళాశాలేనని, విద్యతో పాటు కళలు, సృజనాత్మక అభిరుచులపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు సమాజ ప్రగతికి ఉపయోగపడే సాంకేతికత అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు విద్యార్థుల్లో నూతన విజ్ఞానం, ఆత్మవిశ్వాసం, వినోదాన్ని పెంపొందిస్తాయని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్, భారీ సంఖ్యలో వివిధ కళాశాలల విద్యార్థుల సందడితో కళాశాల ప్రాంగణం కోలాహలంగా పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమంలో కళాశాల పాలకమండలి సభ్యులు జాగర్లమూడి సురేష్, పి. గోపీచంద్, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ &అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కల్చరల్ కమిటీ ఇంచార్జి కన్వీనర్ రంగరాయ చౌదరి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2026లోపు పెన్షనర్లు

# లైఫ్ సర్టిఫికెట్ అందజేయాలి

మొదటి పేజీ తరువాయి

రెడ్డి, జిల్లా ఖజానా అధికారి, లెక్కలు శాఖ, గుంటూరు వారు తెలిపియున్నారు. బయోమెట్రిక్ (చేతి వేలిముద్రలు) సరిగ్గా లేనివారు, ఆరోగ్యం సరిగ్గా లేనివారు, మంచానికి పరిమితం అయినవారు సంబంధిత ఉప ఖజానా కార్యాలయము నందు తెలియచేసిన సంబంధిత ఖజానా సిబ్బంది పెన్షనర్ వద్దకు వచ్చి లైఫ్ సర్టిఫికెట్ ను ధ్రువీకరించదరు అని తెలియచేసి ఉన్నారు, పెన్షనర్ యెక్క పాన్-ఆధార్ లింక్ చేసుకునేందుకు గడువు 31 డిసెంబర్ 2025తో ముగియునుంది. ఆలోగా లింక్ చేయకపోతే పాన్ రద్ద అవుతుంది అని తెలియచేయదమైనది.

# విజ్ఞాన్స్ వర్సిటీలో అత్యాధునిక పరిశోధనా కేంద్రాలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

టెక్నాలజీలు, నానో డివైసెస్, స్మార్ట్ ఇంజినీరింగ్ అంశాలపై పరిశోధనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, పరిశ్రమల భద్రత వంటి కీలక రంగాల్లో వినూత్న సాంకేతిక పరిష్కారాల అభివృద్ధికి ఈ కేంద్రం దోహదపడనుందని వెల్లడించారు. డాక్టర్ లావు రత్తయ్య సెంటర్ ఫర్ ఎనర్జీ మెటీరియల్స్ (డాక్టర్ లారాసీఈఎం) ద్వారా ఎనర్జీ సంబంధిత పదార్థాలు, పునరుత్పాదక శక్తి వనరులు, బ్యాటరీ టెక్నాలజీ, ఎనర్జీ స్టోరేజ్ మెటీరియల్స్‌పై లోతైన పరిశోధనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ రెండు పరిశోధనా కేంద్రాల ప్రారంభంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పరిశోధన, ఆవిష్కరణల రంగంలో మరో కీలక ముందడుగు వేసిందని, జాతీయఅంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా సహకారాలు, అవకాశాలు మరింత విస్తరించనున్నాయని వైస్ చాన్సలర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, చాన్సలర్ డాక్టర్ పావులూరు సుబ్బారావు, వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ.రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షలు పై సూచనలు ఇస్తున్న డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ





**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఫైనల్ ఎగ్జామ్స్ పై డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ సూచనలు అందజేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు. 100 రోజుల ప్లాన్ పై డిప్యూటీ ఎంపీడీవో కేజీ నెహ్రూ పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించి సూచనలు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు బైకులు డి ఇద్దరికీ గాయాలు



**రాజుపాలెం మేజర్ న్యూస్:** మండలంలోని రెడ్డిగూడెం గ్రామంలో జాతీయ రహదారిపై ఎదురు ఎదురుగా రెండు బైకులు ఢీకొని ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలు, వివరాల్లోకి వెళితే సత్తనపల్లికి చెందిన సయ్యద్ అబ్దుల్లా పిడుగురాళ్ల పనిమీద వెళ్లి తిరిగి సత్తనపల్లి వస్తున్న క్రమంలో, దమ్మాలపాడు గ్రామానికి చెందిన చింతపల్లి సాగర్ బాబు పని నిమిత్తం దాచేపల్లి వెళుతుండగా రెడ్డిగూడెం దగ్గరకు రాగానే ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో ఇద్దరికీ గాయాలైనట్టు సమాచారం, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి వచ్చి వివరాలు నమోదు చేసి 108 లో సత్తనపల్లి ప్రభుత్వ హాస్పిటల్కు తరలించారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై మణి కుమార్ తెలిపారు.

## నీటి నిల్వలను తొలగిద్దాం , దోమల వృద్ధిని అరికడదాం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని యడ్ల లింగయ్య కాలనీలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం శుక్రవారం ర్వహించారు. ఇంచార్జ్ సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిల్వ నీటిలను వారానికొక్కసారైనా మార్చుకొనుట ద్వారా దోమలు గుడ్లు పెట్టుటకు అవకాశం ఉన్న మూలాలు తొలగిపోతాయని అన్నారు. తద్వారా దోమలు గుడ్లు పెట్టడం తగ్గి దోమల యొక్క సంఖ్య తగ్గుతుందని తద్వారా వాటి ద్వారా వ్యాపించి మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు, బోదకాలు వంటి వ్యాధులు ప్రబలుతాయని, వాటిని అరికట్టె వెసులుబాటు ఉంటుందన్నారు. తెనాలి పట్టణం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ చెక్ క్లీన్ కవర్ విధానాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. వారానికోసారి నీటి నిల్వలను చెక్ చేసుకుని వాటిని శు భ్రపరచుకొని మూతలు పెట్టుకొనుట ద్వారా దోమలు నీటిపై వాలి గుడ్లు పెట్టడానికి అవకాశం ఉండదన్నారు. పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ దోమ తెరలు వాడటం, పూర్తి వస్త్రధారణ ధరించడం, సాయంత్రం వేళలో కిటికీలు తలుపులు వేసుకునుట ద్వారా దోమకాటు నుండి తప్పించుకొనే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ బండారు నాగమల్లేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ దీపాలశ్రీనివాసరావు, ఆలావేణుగోపాలరావు, ఆశాకార్యకర్త విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి మోహనరంగా 37 వ వర్ధంతి కార్యక్రమం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:–** 2పట్టణశీలో రంగా సెంటర్ ప్రాంతంలోబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత వంగవీటి మోహన్ రంగ 37వ వర్ధంతి కార్యక్రమాలు కాపు సంఘ నాయకులు, కూటమి సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రంగా సెంటర్లో ఉన్న వంగవీటి మోహన్ రంగ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వర్ధంతి సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ హోదాల్లో ఉన్న పెద్దలు యస్ యల్ ఎఫ్ ఫైనాన్స్ సాంబశివరావు, సౌజన్య హాస్పిటల్ డాక్టర్ కృష్ణ , కనిగిరి శ్రీనివాసరావు, వడ్డవల్లి సర్వేశ్వరరావు ,తురక వీరస్వామి, పిల్లి చెన్నారావు, కొమ్ము మహేష్ , పాండురంగ శ్రీనివాస రావు, వడ్డవల్లి సాంబశివ , అమీర్ అలీ , కామిశెట్టి రమేష్ , నాంచారయ్య, ఆముదాల గంగయ్య, కంటేపూడి యలమంద , కత్తి రామదాసు , బేతంచర్ల నాగేశ్వరరావు , నూతి నారాయణ ,గుంటూరు శ్రీను , సతీష్ , రంగా,ఖాసిం,కాపు సంఘ సోదరులు కూటమి నాయకులు కనిగిరి శ్రీనివాసరావు ఫ్రెండ్ సర్కిల్ పాల్గొన్నారు.

## 100 మంది చిన్నారులకు ఐదు కేజీల రైస్, బిస్కెట్ ప్యాకెట్ పంపిణీ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ది హెల్ప్ టు హోప్లెస్ రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల, లెనిన్ నగర్, కొండమోడు, దేవరపాడు, రాజుపాలెం, ఈ ఐదు ప్రదేశాల లోని ఉన్నటువంటి 100 మంది పేద చిన్నారులకు ఐదు కేజీల రైస్, ఒక బిస్కెట్ ప్యాకెట్ పంపిణీ చేయడం జరిగింది. 2019లో ప్రారంభించబడినటువంటి ది హెల్ప్ టు హోప్లెస్ రవి ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరము రెండు మూడు ప్రోగ్రామ్స్ చేస్తున్నారు. ప్రతి ప్రోగ్రాంకి వందమందికి పైగా సహాయకార్యక్రమాలు చేశారు. ప్రతి ప్రోగ్రాములో వినూత్నమైన ఆలోచనలతో నిజమైన నిరాశయులకు వారి ఇంటి వద్ద సహాయము అందజేయడం జరుగుతుంది. ఆశ్రమాలలో సేద తీరుతున్నటువంటి నిరాశయులకు కాకుండా సమాజంలో ఆకలితో అలమటిస్తున్నటువంటి నిరుపేదలకు, యాచక వృత్తి చేస్తున్న వారికి, పేద చిన్నారులకు, వృద్ధులకు ఇలా అనేక రీతుల్లో ఆకలితో అల్లాడిపోతున్నటువంటి నీరుపేదలను, నిజముగా ఇబ్బందుల్లో ఉన్న వారిని గుర్తించి ది హెల్ప్ టు హోప్లెస్ రవి ఫౌండేషన్ ద్వారా వారి ఇంటి వద్దనే వారికందవలసినటువంటి సహాయాన్ని అందజేస్తూ వారి ఆకలిని తిరుస్తున్నారు. ఈ క్రమంలో ఈ సంవత్సరము అనగా 2025 సంవత్సరము ఫిబ్రవరి మాసంలో 100 మందికి పైగా అనేక గ్రామాల్లో ఉన్నటువంటి పెదాలైన వికలాంగులకు బియ్యం పంపిణీ చేశారు, అలాగే ఈ డిసెంబర్ 23, 24, 25,26 తేదీలలో పిడుగురాళ్ల పట్నం లోని లెనిన్ నగర్, కొండమోడు, దేవరపాడు, పిడుగురాళ్ల, రాజుపాలెం, ఈ ఐదు ప్రదేశలలో ఉన్నటువంటి 100 మంది పేద చిన్నారులకు ఐదు కేజీల రైస్, బిస్కెట్ ప్యాకెట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ది హెల్ప్ టు హోప్లెస్ రవి ఫౌండేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ కే రవికుమార్, ప్రసాద్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమమునకు సహకరించిన వారందరికి ది హెల్ప్ టు హోప్లెస్ రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికుమార్ గారు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## ఎర్ర జెండా నీడలో 50 ఏళ్లు, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు




**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** 5 దశాబ్దాలుగా సమస్యలను ఎదుర్కొంటూ ఎర్రజెండా నీడన ఉన్నందుకు గర్వంగా ఉందని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు అన్నారు .కమ్యూనిస్టు ఉద్యమంలో తల ము నకలై స్వాతంత్ర యోధులుగాను ప్రజా నాట్యమండలి కళాకారుడుగా పని చేసిన లోకం వెంకటేశ్వరరావు తనయుడుగా దుగ్గిరాల మండలంలోని మంచికలపూడి గ్రామం లో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమ కేంద్ర ఉద్యమంలో పనిచేయడానికి సహకరించి న త్యాగమూర్తులకు నిస్వార్ధ వ్యక్తులకు పాదాభివందనాలు తెలిపారు .కమ్యూనిస్టు ఉద్యమానికి ఉద్యమ కేంద్రముగా గుర్తింపు పొందిన మంచికలపూడి గ్రామం లో కమ్యూనిస్టు భావాలు తో చిన్ననాడే బీజం పడిందని తదుపరి జాతీయ రాష్ట్రస్థాయి నాయకుల ఉపన్యాసాలు వింటూ నాయకులు ను ఆదర్శంగా తీసుకుని, గొప్ప నాయకుల వలె ఆదర్శంగా ఉండాలనే ఆలోచన మనసులో బలపడడంతో ఈనాటికి అంకిత భావంతో ఉండటానికి ఐదు దశాబ్దాలు కాలం పట్టిందని లోకం అన్నారు .విద్యార్థి శాఖలో 1975లో సిపిఐ పార్టీ సభ్యత్వం తీసుకొని , ఉద్యమంలో పాల్గొంటూ రాష్ట్రస్థాయి, మహాసభల్లో పాల్గొనడం జరిగిందన్నారు. ఆ సమయంలోనే బలమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ బలమైన నిర్ణయంతో ఆదర్శ వివాహం చేసుకొని ఆదర్శ ప్రేమికులుగా ఉండాలనే. దృఢ సంకల్పంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 8 మార్చి 1980లో కమ్యూనిస్టుల సమక్ష ంలో ఆదర్శ దంపతులుగా మారినట్లు భాస్కరరావు తెలిపారు .ఎన్ని ఇబ్బందులు వచ్చినా కమ్యూనిస్టు సిద్ధాంతాలతో క మ్యూనిస్టు విలువలతో ప్రత్యక్ష క మ్యూనిస్టు రాజకీయాల్లోనే కొన సాగుతూ, ఇదే ఎర్రజెండా నీడలోనే నీతి నిజాయితీగా జీవి తాన్ని గడు పుతానని ఎర్రజెండా మీద ప్రమాణం చేస్తూ , చివరి వరకు కమ్యూనిస్టు లుగానే నిలబడి ఎర్రజెండా కప్పుకుని తను వు చాలించాలని ఆశిస్తున్నట్లుగా సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు లోకం భాస్కరరావు తెలిపారు .

## వీ ఎం రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తాం కాపు సంఘం ఆధ్వర్యంలో రంగా వర్ధంతి కార్యక్రమం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** బడుగు, బలహీన వర్గాల నాయకుడు దివంగత స్వర్గీయ వంగవీటి మోహన రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని కాపు సంఘం నాయకులు స్పష్టం చేశారు. మంగళగిరి నియోజకవర్గ కాపు సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న వంగవీటి విగ్రహానికి పూలమాలలు వేసి కాపు సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం వంగవీటి మోహన రంగా చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు అండగా తాము నిలబడతామని తెలిపారు. జై కాపునాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాపు సంఘం మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా కేవలం ఒక కులానికి సంబంధించిన వ్యక్తి కాదని, అణగారిన వర్గాలకు అండగా నిలిచిన మహా నాయకుడు అని తెలిపారు. పార్టీలకతీతంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రంగి శెట్టి నరేంద్ర, జనసేన నాయకులు అనిల్ బాబు, శివ నాగేంద్రం, నారిశెట్టి చంద్రశేఖర్, కాపు సంఘం నాయకులు తులం సాంబశివరావు, ఇండ్ల సత్యం, బత్తుల గణపతి, యుగంధర్, పోతన చిరంజీవి, నాగేశ్వరరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## 30 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీమంత్రి లోకేష్ కు మహిళల కృతజ్ఞతలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30 మంది మహిళలకు శుక్రవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 76వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన మహిళలకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళలు కుట్టుమిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల మాట్లాడుతూ మహిళలు కుట్టు మిషన్ల ద్వారా తమ కుటుంబ జీవనోపాదులను పెంచుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ, రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, మాజీ కాన్సిలర్ కటాబత్తుని నిర్మల, రావుల శిరీష రెడ్డి కోడుమూరు ఆదిలక్ష్మి, లతా తదితరులు పాల్గొన్నారు.

# ఇ.సి.ఐ నెట్ లో మ్యాపింగ్ జరుగుతోంది



## – జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నెట్ వర్క్ యాప్ లో ఓటర్ల మ్యాపింగ్ జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 46.96 శాతం మ్యాపింగ్ పూర్తి అయ్యిందని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు – బహుజన సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు చిరతనగండ్ల వాసు, కాంగ్రెసు పార్టీ జిల్లా కార్యదర్శి బిళ్ళల సునీల్, తెలుగు దేశం ప్రతినిధి కంచెర్ల శివరామయ్య, వై.ఎస్.ఆర్ కాంగ్రెసు పార్టీ ప్రతినిధి కొరిటిపాటి ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ ప్రతినిధి చట్టాల త్రినాథ్ లతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సంఘం రూపొందించిన సమగ్రమైన యాప్ లో ఓటర్ల జాబితా మేరకు ఓటర్ల మ్యాపింగ్ జరుగుతోందని, ఇందులో తాడికొండ నియోజక వర్గంలో 56.42 శాతం, మంగళగిరి నియోజక వర్గంలో 38.20 శాతం, పొన్నూరు నియోజక వర్గంలో 49.42 శాతం, తెనాలి నియోజక వర్గంలో 40.68 శాతం, ప్రత్తిపాడు నియోజక వర్గంలో 49.38 శాతం, గుంటూరు వెస్ట్ నియోజక వర్గంలో 49.44 శాతం, గుంటూరు ఈస్ట్ నియోజక వర్గంలో 48.51 శాతం జరిగిందన్నారు. మొత్తం 17,98,368 మంది ఓటర్లలో 8,44,489 మంది ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని చెప్పారు. జనవరి 10వ తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రక్రియలో తప్పొప్పులు జరిగితే ఫారం 6,7,8 ద్వారా సరిచేయడం జరుగుతుందని తెలిపారు. బి.ఎల్.ఓ లకు కలర్ ఓటర్ జాబితాలను పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. బి.ఎల్.ఓ లకు గుర్తింపు కార్డులను అందజేశామని అన్నారు. ఇంటి నంబర్లు లేని ఇళ్లకు నోషనల్ ఇంటి నెంబర్లను సంబంధిత మున్సిపాలిటీ పంచాయతీల సౌజన్యంతో ఏర్పాటు చేయుటకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. 2009 సంవత్సరానికి ముందు ఉన్న ఈవీఎం లను వెనక్కు పంపించాల్సిందిగా ఆదేశాలు ఉన్నాయని, అయితే జిల్లాలో అప్పటి ఈవీఎంలు ఏమీ లేవని వివరించారు. జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులు కూడా పెండింగ్లో లేవని చెప్పారు. జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ జాబితా రివిజన్ జరుగుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అధికారులు ఎం.గంగరాజు, లక్ష్మీ కుమారి, శ్రీనివాస్, చల్ల ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతి సిపిఐ పార్టీ లక్ష్యం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే వారోత్సవాల నిర్వహణలో భాగంగా శుక్రవారం పెదకాకాని లో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి సిపిఐ జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కొల్లి రంగారెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ బుజ్జి మాట్లాడుతూ, తాడిత పీడిత ప్రజల కోసం అహర్నిశలు పోరాడి, కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడటమే భారత కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమన్నారు స్వతంత్ర పోరాటంలో పాల్గొని. స్వాతంత్ర్యం సిద్ధించేంతవరకు పోరాటం కొనసాగించిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ కె దక్కుతుందన్నారు అంతేకాకుండా ఏఐటియుసి కార్మిక సంఘం ద్వారా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి స్వతంత్ర పోరాటంలో కార్మికులను మమేకం చేసి స్వాతంత్ర్యము సిద్ధించేంతవరకు పోరాడి 44 కార్మిక చట్టాలను తెచ్చిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందన్నారు, ఆనాడు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో జరిగే లోపాలను ఎత్తిచూపి రాజభరణాలు రద్దు రాజ సంస్థానాలను విలీనం కోసం బ్యాంకులు జాతీకరణ చేపట్టే అంతవరకు పోరాటాలు కొనసాగించి భూసంస్కరణ చట్టాలు తేవాలని దున్నేవానిదే భూమి అంటూ రాష్ట్రవ్యాప్తంగా చంద్ర రాజేశ్వరరావు గారి సారథ్యంలో భూ పోరాటాలు కొనసాగించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచి పెట్టిన సిపిఐ పార్టీ అన్నారు, పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే BSNL, విమాన యానం లతోపాటు 33 మంది యువజన విద్యార్థుల బలిదానాలతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమల సైతం ప్రైవేటీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం చూడటం అత్యంత దుర్మార్గమన్నారు, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉక్కు ఫ్యాక్టరీ ఇక్కడే ఉంటుంది అని పోరాటాలు చేసి ఇప్పుడు ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయటం సిగ్గుచేటు అన్నారు, గుంటూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన 1770 రూపాయలు చొప్పున పండించిన పంట మొత్తాన్ని కొనాలని దళారుల వద్ద రైతులని మోసపోనికుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు అంతేకాకుండా రైతు పండించిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని సిసిఐ లో తేమ శాతం తగ్గిందనే వంకతో రేటు తగ్గించి కొనటం అత్యంత దుర్మార్గమన్నారు రైతు పండించే పంటకు గిట్టుబాటు ధరను ప్రకటించాలని క్రాప్ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలన్నారు రైతు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని రైతులను ఆత్మహత్యల నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కుమారి మాట్లాడుతూ పట్టణాలలో రెండు సెంట్లు పల్లె గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గృహ నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తానన్న నాలుగు లక్షలు సరిపోవని ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పెదకాకాని సిపిఐ కార్యదర్శి పాటిబండ్ల దేవేంద్రరాజు రామిశెట్టి శ్రీనివాసరావు బొట్టు శ్రీనివాసరావు బట్టు నాగేశ్వరరావు సిహెచ్ విజయలక్ష్మి దర్శి దేవిక దర్శి లింగారావు వెనిగండ్ల గ్రామ సిపిఐ కార్యదర్శి షేక్ బాజీదు దుర్గం కోట్లు దర్గా దేవదాసు నౌడు సత్యనారాయణ వెంకటేశ్వరరావు ఆనంద్ కాంతారావు పున్నారావు తదితరులు పాల్గొన్నారు.

# కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం జన్మదిన వేడుకలు



**తెనాలి మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయిలో మోటర్ల తయారీ రంగంలో పేరుగాంచిన కుమార్ ఇండస్ట్రీస్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం 75 వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మాజీ పొగాకు బోర్డు చైర్మన్ ఎడ్లపాటి రఘునాథ బాబు, మానవతా సభ్యులు కొలసాని రాంచరణ్, రవాణా శాఖ అధికారి రామారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివసాంబి రెడ్డి, మాగంటి ఎల్లమందయ్య, సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు, కుమార్ ఇండస్ట్రీస్ సిబ్బంది పాల్గొని సుబ్రమణ్యం కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సుల్తాన్ బాదు లోని కుమార్ పంప్స్ ప్రాంగణంలో జరిగిన జన్మదిన వేడుకలలో కుమార్ పంప్స్ లో గత 30 ఏళ్ళ నుండి పనిచేస్తున్న సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యడ్లపాటి రఘునాధ బాబు మాట్లాడుతూ వ్యాపారదక్షిత, కృషి క్రమశిక్షణ, ఆధ్యాత్మిక భావాలు, మానవతా విలువల విషయంలో కొత్త సుబ్రహ్మణ్యం ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రవాణా శాఖ అధికారి రామారావు మాట్లాడుతూ తెనాలికి బ్రాండ్ అంబాసిడర్ కుమార్ బ్రాండ్ ఉత్పత్తులని కుమార్ పంపులతో జాతీయస్థాయిలో తెనాలికి ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. రైతు సంఘ నాయకులు ములకా శివ సాంబి రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రయోజనకరంగా ఉండే ఉత్పత్తులను కుమార్ పంప్స్ ద్వారా ఉత్పత్తి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం సతీమణి వసుంధర, కుమారులు కొత్త హరికుమార్, శేష్ కుమార్, శ్రీనివాస్ కుమార్, కృష్ణ కుమార్, మానవతా సభ్యులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మొవ్వ సత్యనారాయణ, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, పావులూరు శ్రీనివాసరావు, ఆలపాటి వెంకటరామయ్య, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొర్జంపాడు లోవీర్ బాల్ దివాస్



**మాచవరం మేజర్ న్యూస్ :** మండలంలోని పిల్లుట్ల కేజీబీవీ పాఠశాలలో భారత్ బాలశక్తి వీర్ బాల్ దివాస్ శుక్రవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని పిడుగురాళ్ల ప్రాజెక్టు సిడిపిఓ పి.రాజేశ్వరి అన్నారు. భారతదేశ భవిష్యత్తుకు పునాది లాంటి పిల్లలను గౌరవించేందుకు, జాతియ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కోటేశ్వరి, అంజలి, డి.సి.పి.ఓ ఆఫీస్ కన్వీనర్ శ్రీనివాసరావు, ప్రశాంత్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం శనివారం ప్రజాదర్బార్



**విడికొండ మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయశీ లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 09.30 గంటల నుంచి మధ్యాహ్నం 01:00 గంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

## బి ఎం ఎస్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**తెనాలి మేజర్ న్యూస్ :** స్థానిక బిఎంఎస్ కార్యాలయంలో బి ఎం ఎస్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం ఘనంగా జరిగింది. పోస్టల్ ఉద్యోగుల సమక్షంలో జరిగిన ఈ ఆవిష్కరణలో ప్రముఖ సీనియర్ కామ్రేడ్ డి ఎల్ కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరించారు. సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ పోస్టల్ శాఖను ప్రజలకు మరింత సమీపంగా తీసుకు వెళ్ళేందుకు ఉద్యోగుల సేవా భావం, నిబద్ధత కీలకమని అన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణతో పాటు శాఖ అభివృద్ధి ఎంతో అవసరమని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో బిఎంఎస్ యూనియన్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. డి ఎం ఎస్ తెనాలి డివిజన్ అధ్యక్షులు పవన్ కుమార్ మాట్లాడుతూ పోస్టల్ శాఖ బలోపేతానికి ఉద్యోగుల సంక్షేమానికి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు బిఎంఎస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు చక్రధర్, కృష్ణయ్య, అశాబీ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇ.వి.యం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఇ.వి.యం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా శుక్రవారం తనిఖీ చేశారు. పీరియాడికల్ తనిఖీలలో భాగంగా జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, రాజకీయ పార్టీల ప్రతినిధులు – బహుజన సమాజ్ పార్టీ ఉపాధ్యక్షులు చిరతనగండ్ల వాసు, కాంగ్రెసు పార్టీ జిల్లా కార్యదర్శి బిళ్ళల సునీల్, తెలుగు దేశం ప్రతినిధి కంచెర్ల శివరామయ్య, వై.ఎస్.ఆర్ కాంగ్రెసు పార్టీ ప్రతినిధి కొరిటిపాటి ప్రేమ్ కుమార్, జనసేన పార్టీ ప్రతినిధి చట్టాల త్రినాథ్ లతో కలసి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి కృష్ణా రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు లోచర్ల రమేష్, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# తెనాలిలో వ్యభిచార గృహం సీజ్

**తెనాలి మేజర్ న్యూస్ :** వ్యభిచార గృహాన్ని సీజ్ చేసిన సంఘటన శుక్రవారం తెనాలిలో శుక్రవారం జరిగింది. వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ముత్యంశెట్టి పాలెం టెలిఫోన్ ఎక్స్చేంజ్ వెనుక రోడ్డులో చావలి హైమావతి ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారు. గతంలోనూ వ్యభిచారం గృహంపై దాడులు చేసి నిర్వాహకులను అరెస్ట్ చేశారు. ఇటీవల వఎన్ టౌన్ పోలీసులు దాడులు నిర్వహించి వ్యభిచార నిర్వాహకులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం తెనాలి డీఎస్పీ బి జనార్దనరావు, వన్ టౌన్ సీఐ మల్లికార్జునరావులు తహసీల్దార్ గోపాల కృష్ణ సమక్షంలో వ్యభిచార గృహాన్ని సీజ్ చేశారు. ఏడాది పాటు సీజ్ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

# నేడు జరిగే చలో రాజభవన్ జయప్రదం చేయండి

**తెనాలి మేజర్ న్యూస్ :** పని హక్కును కాలరాసి గాంధీ పేరును తొలగించి జి రామ్ జి పేరుతో తెచ్చిన ఉపాధి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 27 చలో రాజభవన్ జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి సిఐటియు డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వల్లి కోరారు. శుక్రవారం చెంచుపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యూపీఏ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని ఇప్పుడు బిజెపి ప్రభుత్వం రద్దు చేయటమే కాకుండా జాతిపిత మహాత్మా గాంధీని చంపేసిందన్నారు. పాత చట్టాన్ని కాపాడుకుందాం కొత్త చట్టాన్ని రద్దు చేయించుకుందాం దీనికోసం తెనాలి డివిజన్లో పేదలు కార్మికులు అందరూ శనివారం రాష్ట్ర గవర్నర్ కార్యాలయానికి సామూహికంగా వెళ్లి మన బాధలు చెప్పుకుందామని వారు పేర్కొన్నారు.

# దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## – జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావు పేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ఇక నుంచీ ప్రతి నెలా నాలుగో శనివారం కలెక్టరేట్ లో దివ్యాంగులకు ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. అందులో భాగంగా రేపు ఉదయం ఎస్సీ, ఎస్టీలతో పాటూ దివ్యాంగుల కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించ నున్నామన్నారు. ప్రతి సోమవారం అందరితో పాటూ అర్జీలు సమర్పించడంలో దివ్యాంగులు ఇబ్బంది పడటం గుర్తించానని, విభిన్న ప్రతిభావంతులు అర్జీలు సమర్పించడానికి ప్రత్యేక వేదిక కల్పించాలనే ఆలోచనతో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో ఆటల పోటీలు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల మండలంలోని తుమ్మలచెరువు గ్రామం ఎస్సీ కాలనీలో కబడి, వాలీబాల్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు రోహిత్ ఆనంద్ మాట్లాడుతూ. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా సంపూర్ణ మహిళ రక్షణ రాష్ట్రంగా నిర్మించుకోవడం కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక రకాల సాంస్కృతి కార్యక్రమాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సోషల్ మీడియా స్మార్ట్ ఫోన్లకు బానిసలు అవుతున్నారని, వాటన్నిటిని పక్కనపెట్టి చదువుపై శ్రద్ధ వహించాలని చెప్పారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో చురుగ్గా పాల్గొనాలని, ఆటల వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందన్నారు. ఈ ఆటల పోటీలో 8 వాలీబాల్ టీంలు, 8 కబడ్డీ టీంలు పాల్గొన్నారు. కబడ్డీ ఫస్ట్ ప్రైస్ కెల్విన్ టీం, వాలీబాల్ ఫస్ట్ ప్రైజ్ సత్యనారాయణ రెడ్డి గెలుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు కడియం వంశీ, నాయకులు యాసిన్, నాగూర్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దైవ దర్శనానికి వెళ్లి వస్తూ కానరాని లోకాలకు

- ❖ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం
- ❖ ముగ్గురు వ్యక్తులు మృతి
- ❖ కారును ఢీకొట్టిన ప్రైవేటు బస్సు






**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ప్రైవేటు ట్రావెలర్ బస్సు రూపంలో మృత్యువు కారులో వస్తున్న వారిని వెంటాడింది. గుంటూరు నగర శివారు అంకిరెడ్డిపాలెం సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. మరొక ఐదుగురు గాయాలతో బయటపడ్డారు. విషయం తెలిసిన వెంటనే గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సంఘటన స్థలానికి వచ్చి ప్రమాద తీరును పరిశీలించారు. ప్రమాదం గురించి నల్లపాడు స్టేషన్ సిఐ వంశీధర్, బాధ్యత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం...తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాఆత్మకూరు ఎస్ మండలం కు చెందినకంచనపల్లి వెంకటయ్య కుటుంబ సభ్యులు ఈనెల 22న తిరుపతికి బయలుదేరి వెళ్లారు. స్వామివారి దర్శనం అనంతరం గురువారం రాత్రి తిరిగి కారులో విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం కోసం బయలుదేరారు. శుక్రవారం ఉదయం ఐదు గంటల సమయంలో డ్రైవర్ కు



నిద్ర మత్తు ఆవహించింది. ఈ నేపథ్యంలో గుంటూరు అంకిరెడ్డిపాలెం జాతీయ రహదారిపై కారును ప్రక్కన తీసి నిలుపుదల చేస్తున్నాడు. అదే సమయంలో వెనుకగా వస్తున్న ప్రైవేట్ ట్రావెలర్ బస్సు కారును వెనుకగా ఢీకొట్టింది. ప్రమాదంలో వెంకటయ్య (62) తో పాటు అతని భార్య కశీచనపల్లి సుశీల(55), కారు డ్రైవర్నవీల మహేష్(27) అక్కడే చనిపోయారు. మహేష్ కు భార్య ఇద్దరు సంతానం ఉన్నారు.అదే కారులో వస్తున్న వెంకటయ్య కుమారుడు మధు, అతని భార్య మనీషా...పిల్లలు జ్ఞానేశ్వర్, వర్షిత్ లు తో పాటు నవీల మల్హార్ గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే సౌత్ డిఎస్పి భానోదయ, సీఐ వంశీధర్ హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చారు. పెట్రోలింగ్ పోలీసులు సాయంతో క్షతగాత్రులను బయటికి తీశారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# శ్రీ సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించిన : ఎమ్మెల్యే



**పొన్నూరు మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ సాక్షి భవనారాయణ స్వామి దేవాలయం నందు శుక్రవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డైరీ చైర్మన్ ధూళిపాల నరేంద్ర కుమార్, పొన్నూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు సందర్శించారు. ముందుగా ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ప్రత్యేక పూజల గురించి ప్రజలకు తెలిపారు. పొన్నూరు సాక్షి భావనారాయణ స్వామి ఆలయంలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా ధరుర్మాస ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోందని ప్రతి రోజూ ప్రత్యేక కార్యక్రమాలతో పాటు విశేషాలు తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తెచ్చినట్లు అన్నారు. ఎంతో చరిత్ర, విశిష్టత కలిగిన ఈ ఆలయాన్ని గత ప్రభుత్వం అభివృద్ధి చేయకపోగా కుంభాభిషేకం, ఇతర పూజల పేరిట నిధుల దోపిడీకి పాల్పడిందన్నారు. ఎంతో చరిత్ర గలిగిన దేవాలయ ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా గత శాసనసభ్యులు, బోర్డు సభ్యులు వ్యవహరించడం జరిగింది. ఆలయంలో ఉన్న మట్టిని కూడా అమ్ముకొని సొమ్ము చేసుకున్న దారుణమైన పరిస్థితులను మనం చూశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆలయానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తోందని నూతన పాలకవర్గాన్ని నియమించడంతో పాటు తొలిసారిగా ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాక్షి భావనారాయన స్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ధనుర్మాసం సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ఇంతటి ప్రతిష్ట కలిగిన ఆలయాన్ని ప్రతిఒక్కరూ సందర్శించుకోవాలని ప్రజలను కోరారు. కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి, నరసింహస్వామి సైతం కొలువై ఉన్న సాక్షి భావనారాయణ స్వామి వారి ఆలయాన్ని ప్రతి ఒక్కరూ ఆలయాన్ని సందర్శించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# తాడేపల్లి నులకపేటలో ఆధునిక హంగులతో షాదీఖానా ప్రారంభం

## ప్రారంభించిన రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ షరీఫ్





**మంగళగిరి మేజర్ న్యూస్ :** తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో ఆధునిక హంగులతో నిర్మించిన షాదీఖానాను రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ షరీఫ్ మత పెద్దలతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎన్నికలలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు ఆయన యొక్క స్ఫూర్తితో విపిఆర్ ఫౌండేషన్ (వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫౌండేషన్) సహకారంతో షాదీఖానాను నిర్మించారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో మహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ ముస్లీం నాయకులు తమ ప్రాంతానికి షాదీఖానా కావాలని అడిగిన వెంటనే ముస్లీంలకు సౌకర్యంగా ఉండేలా షాదీఖానాను నిర్మించినందుకు మంత్రి నారా లోకేష్కు అభినందనలు తెలియజేశారు. నులకపేట అంటే బడుగుబలహీన వర్గాల ప్రజలు అధికంగా ఉండే ప్రాంతమని పేర్కొన్నారు. నులకపేటలో సుమారుగా 5 వేల మంది ముస్లీం జనభా ఉండగా 6 మసీదులు ఉన్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం కల్పిస్తూ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ 175 నియోజకవర్గాలలో మంగళగిరిని అగ్రగామిగా నిలబెడుతున్నారని చెప్పారు. దేశ విదేశాల నుంచి ఏపీకి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, ఎంపీపీ షేక్ జబీన్, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, మంగళగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మైనార్టీ ఫైనాస్ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అక్రం, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ జి నాగేశ్వరావు, ఎస్.కె చాంద్ బాషా, మంగళగిరి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షేక్ మస్తానయ్యా, మొలబంటి వేంకటేష్, విజయ్, పజిల్, షేక్ నాగులు మీరా, బెజ్జం రామకృష్ణ, షేక్ మస్తాన్ వలి, షేక్ తాళ్లూరు శీను, షేక్ ఇలియాజ్, ఈమని శివ నాగేశ్వరావు, షేక్ బాజీ, షేక్ బబ్లు, షేక్ నూర్జహాన్, ఆన్నేం కుసుమ, కాటాబత్తుల నిర్మల, బక్క లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్





**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి బోగి ఎస్టేట్ లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో మంత్రి మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ఆరవ రోజు బరిలో దిగిన మొదటి మ్యాచ్ తోటాద్రి గ్లాడియేటర్స్,పెదపాలెం కింగ్స్ ల మధ్య జరుగగా విజయం సాధించిన తోటాద్రి గ్లాడియేటర్స్,రెండో మ్యాచ్ కేకే ఫ్రెండ్ సర్కిల్ కురగల్లు, ఓల్డ్ 786 టీం ల మధ్య జరుగగా కేకే ఫ్రెండ్ సర్కిల్ కురగల్లు జట్టు విజయం సాధించింది,మూడవ మ్యాచ్ బెంజి టీమ్, డార్క్ నైట్స్ ల మధ్య జరుగగా డార్క్ నైట్స్ జట్టు గెలుపొందింది,నాలుగో మ్యాచ్ బ్లూ ఈగల్స్, ఎన్ పీ టీమ్ ల మధ్య జరుగగా బ్లూ ఈగల్స్ జట్టు విజయం సాధించింది,ఐదవ మ్యాచ్ ఉండవల్లి రైడర్స్, డెక్కన్ చార్జర్స్ జట్టుల మధ్య జరగగా ఉండవల్లి రైడర్స్ జట్టు విజయం సాధించింది. ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి, మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో కూటమి నేతలు 3 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. కాగా రేపు 10 జట్టుల మధ్య ఐదు మ్యాచ్ లు నిర్వహించనున్నట్లు ఆర్గనైజెర్స్ తెలిపారు.ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.

# ప్రభుత్వం టెండర్లను పిలవద్దు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి పద్ధతిలో ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ పలు ప్రజా సంఘాల నేతలు తమ గళాన్ని వినిపించారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి మరోసారి ప్రభుత్వం టెండర్లను పిలువ వద్దు అని, ప్రభుత్వ మెడికల్ కళాశాల పిపిపి పద్ధతికి స్వస్తి పలకాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్లు శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ లు డిమాండ్ చేశారు. గుంటూరులోని జన చైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. టెండర్ల గడువును రెండుసార్లు పొడిగించి, టెండర్ల నిబంధనలను సరళం చేసి, ప్రైవేట్ వైద్య సంస్థలకు మొదటి రెండు సంవత్సరాలు వైద్యులకు, సిబ్బందికి జీతభత్యాలను ప్రభుత్వమే చెల్లిస్తుందని ప్రకటించినా బడా ప్రైవేట్ వైద్య కళాశాలల యాజమాన్యాలు ప్రజాభిప్రాయాన్ని గమనించి, రాజకీయ వ్యతిరేకతను గమనించి, కోటికి పైగా ప్రజలు సంతకాలు చేయడం గుర్తించి, టెండర్లలో పాల్గొనకపోవడం హర్షణీయమన్నారు. ఆదోని మెడికల్ కళాశాలలకు కిమ్స్ వైద్య సంస్థ ఒక్కరే బిడ్డింగ్ లో పాల్గొన్నారని వారు కూడా ఉపసంహరించుకోవాలని కోరారు. సింగిల్ బిడ్ ను ఆమోదించ వద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 66 సంవత్సరాల పాటు ప్రభుత్వ వైద్య కళాశాలలను, ప్రభుత్వ ఆసుపత్రులను ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లో ఉంచాలని భావించడం దారుణం అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కొనసాగితే వైద్య విద్య పేదలకు అందుబాటులో ఉంటుందని, రిజర్వేషన్లు అమలు అవుతాయని, పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం లభిస్తుందని వివరించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచనలను వ్యతిరేకించే అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి యువజన సంఘాలు, ప్రజా సంఘాలతో విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జనవరి 9 న సామూహిక నిరసన దీక్ష నిర్వహిస్తామని కె.ఎస్ లక్ష్మణరావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కొరివి వినయ్ కుమార్ మీడియా సమావేశంలో ప్రకటించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం లభించాలని భావించే అందరూ సామూహిక నిరసన దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# తెనాలిలో ఘనంగా వంగవీటి రంగా వర్ధంతి





**తెనాలి, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు శుక్రవారం తెనాలిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద సాయిగోపి, అక్బర్ మిత్రమండలి ఆధ్వర్యంలో రంగా 37 వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ అలపారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రంగా ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. రంగా సేవలను ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తొలుత రంగా చిత్రపటానికి ఎమ్మెల్సీ ఆలపాటి, పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో విజయవాడలోని కనకదుర్గ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు తోటకూర వెంకటరమణారెడ్డి, నాయకులు గ్యాలం వేణు, చల్లా పుల్లారావు, గౌరీశంకర్, తులసి, మురళి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు. స్థానిక రామలింగేశ్వరపేటలోని డిపోరోడ్డులో మాజీ ఎమ్మెల్యే వంగవీటి రంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి రంగా చేసిన కృషిని కొనియాడారు. నేటి రాజకీయ నాయకులు, యువత రంగాను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మురుగుపారుదలకు ఆటంకం కలిగిస్తే భారీ అపరాధ రుసుం విధించండినగర కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో డ్రైన్లలో వ్యర్ధాలు వేసి, మురుగుపారుదలకు ఆటంకం కల్గించే వారిని గుర్తించి, వారికి భారీ అపరాధ రుసుం విధించడం, కమర్షియల్ సంస్థల అయితే సీజ్ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం జేకేసీ కాలేజి రోడ్, డొంక రోడ్, ఏటుకూరు రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి డివైసిలో అందిన ఫిర్యాదులను, పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైన్లలో వ్యర్ధాలు వేయడం వలన మురుగుపారుదల నిలిచి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వార్డ్ సచివాలయాల వారీగా అలా వ్యర్ధాలు వేసే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులను ఆదేశించారు. అలాగే రోడ్ల మీద బిర్యానీలు లేదా వంటలు చేసి, రోడ్ డ్యామేజికి కారణం అవుతున్న వారి హోటల్స్ లేదా స్టాల్స్ ని సీజ్ చేయాలన్నారు. ఏటుకూరు రోడ్ లో రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలను గమనించి, వాటిని తొలగించాలని ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. డొంక రోడ్ లోని 3 వంతెనల వద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న ర్యాంప్ ని సరిచేయాలని ఇంజినీరింగ్ అధికారులు ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి, ప్రతి ఇంటి నుండి తప్పనిసరిగా తడిపొడిగా వ్యర్ధాలను సేకరించాలని, కార్మికులు, ఆర్పీలు, కార్యదర్శులు వ్యర్ధాల విభజనపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు. అలాగే హోం, క్లస్టర్ కంపోస్ట్ యూనిట్స్ ఏర్పాటుని ప్రోత్సహించాలన్నారు. అనంతరం ఆర్టీఓ కార్యాలయం దగ్గరలోని అన్న క్యాంటీన్ ని పరిశీలించి, వసతులు, ఆహార నాణ్యతపై ప్రజలను అడిగి తెలుసుకొని, అధికారులకు, అక్షయపాత్ర సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన ఎస్ఎస్ సాంబయ్య, ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.


## విద్యార్థినులకు ఉచితంగా సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సిన్



**తెనాలి, మేజర్ న్యూస్** తెనాలి వైకుంఠపురం తరపున సర్వేకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా వేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాధితో అనేక మరణాలు జరుగుతున్న నేపథ్యంలో మన చుట్టుపక్కల ఉన్న మున్సిపల్ హై స్కూల్స్, జిల్లా పరిషత్ హై స్కూల్ లో 9 సంవత్సరముల నుండి15 సంవత్సరాలలోపు విద్యార్థినీలకు ఉచితముగా వ్యాక్సిన్ అందించనున్నట్లు తెనాలి వైకుంఠపురం అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినుల తల్లిదండ్రులకు రోటరీ తరుపున మీ పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. వ్యాక్సిన్ వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయన్న అపోహ పడవద్దని, వ్యాక్సిన్ వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. తల్లిదండ్రులు తమ స్కూలు ప్రధానోపాధ్యాయులను సంప్రదించి దరఖాస్తు ఫారం పూర్తి చేసి మీ పిల్లల పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యాక్సిన్ జనవరిలో ఒక డోసు తదుపరి ఆరు నెలలకు రెండవ డోసు వేయించుకోవలసి ఉంటదన్నారు. ఈ వ్యాక్సిన్ సుమారుగా రూ. 5 వేలు ఖరీదు చేస్తుందన్నారు. కార్యక్రమం లో కార్యదర్శి జివి నారాయణ, రీజనల్ క్యాన్సర్ ఎవర్నెస్ చైర్మన్ కన్నెగంటి మురళీకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ ప్రాజెక్ట్ చైర్మన్ ఈదర వెంకట పూర్ణ చంద్, ప్రాజెక్ట్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం, ట్రెజరర్ వేంపటి హరిప్రసాద్, గుమ్మడి ప్రసాద్, పావులూరి రాంబాబు, ఆలపాటి వెంకట్రామయ్య, ఆలపాటి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పాములపాడు బిజాత్ పురం గ్రామాలలో రీ సర్వే

**మేజర్ న్యూస్ తాడికొండ.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామాల రీ సర్వేను శుక్రవారం మండలంలోని పాములపాడు బెజాతిపురం గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలోని వ్యవసాయ భూములను రి సర్వే చేస్తున్నట్లుగా గ్రామంలోని అన్ని వీధుల నుండి ప్రభుత్వ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ముందుగా శుక్రవారం ఉదయం 10 గంటలకు పాములపాడు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, స్థానిక పంచాయతీ భవనం వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈ సభలో రీ సర్వే వలన రైతులకు కలుగు ఉపయోగాలను వివరించారు. అనంతరం భేజాత్ పురంలో కూడా అవగాహన ర్యాలీ నిర్వహించి, గ్రామ సభ ఏర్పాటు చేసి రీ సర్వే వలన రైతులకు కలిగే ఉపయోగాలను గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టీ మెహర్ కుమార్, ఆయా గ్రామాల వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు, గ్రామ రాజకీయ నాయకులు రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా దావులూరి జన్మదిన వేడుకలు




**తెనాలి, మేజర్ న్యూస్** కాకతీయ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దావులూరి చక్రధర చౌదరి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆవరణలో జరిగిన ఈ వేడుకలలో బ్యాంకు గౌరవ అధ్యక్షులు దావులూరీ లక్ష్మీకాంతారావు, డైరెక్టర్లు షేక్ ఖలీద్, శాస్త్రి, పి ఎస్ ఆర్ బ్రహ్మాచార్యులు, పెమ్మసాని సంపత్ కుమార్, సీఈఓ ఝాన్సీ తదితరు పాల్గొని చక్రధర చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు గౌరవ అధ్యక్షులు లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ చైర్మన్ చక్రధర సేవలు ప్రశంసనీయమని, బ్యాంక్ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జిఎం.రవీంద్ర,లక్ష్మి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం భూమికి పునరుజ్జీవనశీ





**వినుకొండ మేజర్ న్యూస్** ఆరోగ్యమే మహాభాగ్యంరసాయన ఎరువులను తగ్గిద్దాం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడదాం ప్రభుత్వం రైతులకు అందించే ప్రోత్సాహకాలని ఉపయోగించుకొని మనప్రకృతిగా పండించే పంటలతో వినుకొండను ఆదర్శంగా ఉండాలి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరిక అనిఅన్నారు వినుకొండ మార్కెట్ యార్డు చైర్మన్ మీసాల మురళి కృష్ణ యాదవ్ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి సారవంతమై అధిక దిగుబడులు సాధించటంతో పాటు భూమికి పునర్జీవం సాధ్యమౌతుందని వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీ కృష్ణ యాదవ్ అన్నారు. వినుకొండ మండలం కోటప్ప నగర్లోని ప్రకృతి వ్యవసాయ రైతు, జిడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున్ రావు వరి క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన పంట కోత ప్రయోగంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీ కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రధాన పంటకు ముందు 30 రకాల విత్తనాలు (పీఎండీఎస్) విత్తడం వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడిందని, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అనుసరించాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె. అమలకుమారి మాట్లాడుతూ 5ఐ5 మీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన పంట కోత ప్రయోగంలో 12.68 కిలోల దిగుబడి నమోదైందని తెలిపారు. దీని ప్రకారం ఎకరానికి సుమారు 27 బస్తాల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. గత సంవత్సరం చౌడు సమస్య కారణంగా 20 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చిందని, ఈ ఏడాది 30 రకాల విత్తనాల (పీఎండీఎస్) ఆచరణతో భూమి ఉత్పాదక శక్తి గణనీయంగా పెరిగిందని వివరించారు. వినుకొండ డివిజన్ వ్యవసాయ అధికారి రవికుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఉత్పత్తి, ఆరోగ్యకరమైన ఆహారం లభిస్తుందని, రైతులు తమ కుటుంబ ఆరోగ్యం కోసం ఈ విధానాలను అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండల వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఏఈఓ హరీప్, వీఏఏ యశ్వంత్, ప్రకృతి వ్యవసాయ జిల్లా సిబ్బంది సైదయ్య, సౌజన్య, మండల సిబ్బంది శివలక్ష్మి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉపాధి హామీ కూలీల సమావేశం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** :దుగ్గిరాల మండల పరిధిలోని పేరుగలపూడి గ్రామంలో ఉపాధి కూలీలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు సమావేశం నిర్వహించారు .విజయవాడలో అలంకార్ సెంటర్ వద్ద ధర్నా చౌక్ లో. జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని రద్దు. చేయడాన్ని వ్యతిరేకిస్తూ పేరుగలపూడి, చుక్కపల్లి వారి పాలెం,ఈ మని, చిలువూరు, దుగ్గిరాల తుమ్మపూడి, గ్రామాల్లో కరపత్రాలు. పంపిణీ చేసి . విజయవాడలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కోట్లాదిమంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని ,కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని దానిలో ఉన్న హామీని తీసివేసి, రాష్ట్ర ప్రభుత్వంపై 40% భారం మోపిందని ,కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం కోసం నూతన విధానాలను తీసుకొచ్చిందని అన్నా రు.పాత చట్టాన్ని అమలు చేసి కొత్త చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ నేడు విజయవాడలో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌ లు రైతులు, రైతులు ,కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జెట్టి బాలరాజు కోరారు.

# రూ20.95 కోట్ల తో అభివృద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్** : గుంటూరు నగరంలో సుమారు 20.95 కోట్ల రూపాయలతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయిసంఘం ఆమోదం తెలిపిందని అధ్యక్షులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. శుక్రవారం స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్ (మేయర్ ఛాంబర్) లో నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 60 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా స్థాయి సంఘ అధ్యక్షులు మేయర్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఆదాయం పెంపొందించుటకు నగర పాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లలో ఖాళీలు ఉన్న షాపులకు నిబంధనల ప్రకారం బహిరంగ వేలము నిర్వహించుటకు అనుమ తించుట జరిగిందన్నారు. గుంటూరు నగరంలో పాత గుంటూరు ప్రాంతంలో సెంట్రల్ డివైడర్ నిర్మాణంనకు, ఆహ్లాదం కొరకు మరమ్మతులకు లోనై ఉన్న పార్కులను గుర్తించి వాటిని ఆధినిక హంగులతో అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకున్నామన్నారు. నగరంలో వార్డుల వారీగా అభివృద్ధి పనులు స్థానిక ప్రజాప్రతినిధులు, శాసన సభ్యులు, అధికారుల ప్రతిపాదనల మేరకు ఆమోదించుట జరిగిందన్నారు. అంతేకాక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. విలీన గ్రామాల్లో కూడా నూతనంగా సిసి డ్రైన్లు, రోడ్ల ఏర్పాటుకు ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సదరు సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, కొమ్మినేని కోటేశ్వర రావు, నూకవరపు బాలాజీ, సెక్రటరీ బి. శ్రీనివాసరావు, డి.సిలు సి. హెచ్ శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, యస్.ఈ సుందర్రామి రెడ్డి, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా





### ఏపీ ఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు వాడ వాడలా రంగా వర్ధంతి కార్యక్రమాలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:**బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏపీ ఎమ్ఎస్ఐ డిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విఎం రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మంగళగిరి మండలం బేతపూడి లో జరిగిన రంగా వర్ధంతి వేడుకల్లో చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు వాసా శ్రీనివాసరావు, మునగపాటి వెంకట మారుతీరావు, షేక్ కైరుల్లా, సామల నాగేశ్వరరావు, తిరుమలశెట్టి మురళీకృష్ణ, బళ్ళ ఉమామహేశ్వరావు, అడపా నరసింహారావు తో పాటు పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.తాడేపల్లి లో...తాడేపల్లి లో జరిగిన వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమాల్లో ఆయన తనయుడు వంగవీటి రాధా, ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహానాడులో వంగవీటి మోహన రంగా తనయుడు వంగవీటి రాధ ముఖ్య అతిథిగా పాల్గొని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన యువనేత జొన్న రాజేష్ వంగవీటి రాధాకు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జంగాల వెంకటేష్, తోట సాంబశివరావు, జనసేన నాయకులు అంబటి తిరుపతి రావు,వీరిశెట్టి వెంకటేశ్వరరావు, భవనారాయణ, రాధా రంగా మిత్రమండలి సభ్యులు,భాస్కర రావు, నాగు, రమణ, కుసుమ, అడపా నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లి గ్రామంలో యువ నాయకుడు సింగంశెట్టి హరీష్ ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో జనసేన నాయకులు,




జొన్న రాజేష్, చవ్వాకుల కోటేష్ బాబు,జంగాల వెంకటేష్, లింగం శెట్టి కిషోర్, దాసరి కృష్ణ, రాజా రమేష్, రాము, బాబా,వంగా నరేంద్ర, తోట సాంబశివరావు,జొన్న శివ, ప్రదీప్, కొండలరావు స్థానిక కూటమి నేతలుపాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాధా రంగా మిత్ర మండలి సభ్యులు ఉప్పు హరిబాబు, చెవ్వాకుల రాఘవరావు ఇతర ముఖ్యుల ఆధ్వర్యంలో రంగా చిత్రపటానికి పూల మాల లు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పేద ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు.ఉండవల్లి సెంటర్ లో ఏర్పాటు చేసిన వంగవీటి మోహన రంగా వర్ధంతి కార్యక్రమంలో ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు మారుతీ రావు, వాస శ్రీనివా సరావు, బడే కోమలి, చెవ్వాకుల కోటేష్ బాబు, సామల నాగేశ్వరరావు, జొన్న రాజేష్, చాముండేశ్వరి దేవి, రాము,వీరిశెట్టి వెంకటేశ్వం రావు,శివజ్యోతి, తెలుగుదేశం నాయకులు దాసరి కృష్ణ, వంగా నరేంద్ర, తోట సాంబశివరావు, ఆధారంగా మిత్రమండలి సభ్యులు చవ్వాకుల రాఘవరావు,ఉప్పు హరిబాబు, పోతురాజు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా



**మంగళగిరి, మేజర్ న్యూస్:** పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యా ప్రమాణాలు ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా అన్నారు. శు క్రవారం ఆయన మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జరుగుతున్న వంద రోజుల ప్రణాళిక తీరును పరిశీలించి ప్రశ్నాపత్రాలు తనిఖీ చేశారు. పాఠశాలకు సక్రమంగా రాని పదో తరగతి విద్యార్థుల ఇళ్లకు ప్రధానోపాధ్యాయులతో కలిసి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు సక్రమంగా పంపించాలని కోరారు. ఉన్నత పాఠశాల లోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించేలా తీర్చిదిద్దాలని, ఆ స్థాయిలో విద్యా బోధన ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు కొనసాగించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తుకు తోడ్పాటును అందించాలని పేర్కొన్నారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా కష్టపడి, ఇష్టపడి చదివే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి



పాఠశాలలో జరుగుతున్న 75 రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో జరుగుతున్న ముస్తాబు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చటాన్ని పునరుద్ధరించాలి


## రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు తీర్మానం



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గ్రామీణ పేదల ఉపాధికి గ్యారంటీని ఇస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తొలగిస్తూ కేంద్రం తెచ్చిన జీ రాంజీ పేరుతో కేంద్రం తెచ్చిన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని వివిధ రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాడీపేటలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, వివిధ వామపక్ష పార్టీలు, బిఎస్‌పి, జెడియు, విసికె పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రం ఉపాది హామీ చట్టాన్ని రద్దు చేసి, జీవించే హక్కులో భాగమైన ఉపాధి హక్కును కాలరాస్తుందన్నారు. యుపిఎ హయాంలో వామపక్ష పార్టీల ఒత్తిడి మేరకు ఉపాధి హామీ చట్టం, అటవీ హక్కుల చట్టం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం వంటి ముఖ్యమైన చట్టాలు వచ్చాయన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ చట్టం గ్రామీణ వలసలను కొంతమేర అరికట్టిందని, పేదలకు ఆర్థిక భరోసా కల్పించిందని, మౌలిక సదుపాయాలు కల్పన జరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఈ చట్టాన్ని క్రమంగా నీరుగార్చుతుందన్నారు. పాతచట్టంలో డిమాండ్ ఆధారంగా పని కల్పిస్తారని, కొత్త చట్టంలో కేంద్రం ఇచ్చే నిధులను బట్టి పని దొరుకుతుందన్నారు. కేంద్రం ఇచ్చే నిధులను 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించుకుందని, మిగిలిన వాటిని రాష్ట్రాలపై భారం మోపిందన్నారు. పనికి గ్యారంటీ లేకుండా, నిధులు పెంచకుండా పనిదినాలు 125 రోజులకు పెంచామని చెప్పటం మోసపూరిత ప్రచారం అన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ కేంద్రం అన్ని చట్టాలను రద్దు చేస్తుందని, రాష్ట్రాల హక్కులను లాగేసుకుంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు కొరివి వినరుకుమార్ మాట్లాడుతూ 13 నెలలపాటు సుదీర్ఘంగా చర్చించి, ప్రజల కోణంలో తెచ్చిన ముఖ్యమైన చట్టం ఎంజిఎన్ఇజిఎస్ అని అన్నారు. ఈ చట్టం ద్వారా రాష్ట్రంలో 26వేల ఎకరాల అసైన్డ్ భూమి సాగులోకి వచ్చిందని, పూడుకుపోయిన కాల్వలు, చెరువులు అభివృద్ధి చెందాయన్నారు. సిపిఐ నాయకులు వి.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలకు ఎంతోకొంత మేలు చేస్తున్న చట్టాలను కేంద్రం రద్దు చేస్తుందన్నారు. సమావేశంలో కొత్త చట్టం రద్దు చేసి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పునరుద్ధరించాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని, 250 రోజుల పనిదినాలు కల్పించాలని, కనీస వేతనం రూ.600లు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలకూ ఉపాధి హామీ చట్టం వర్తింప చేయాలని కోరుతూ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రౌండ్‌టేబుల్ సమావేశం ఆమోదించింది. సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వి.రాధాకృష్ణమూర్తి, సిపిఐ(ఎంఎల్) ప్రజాపోరు నాయకులు పి.కోటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) నాయకులు యు.నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వి.నరసింహారావు, విసికె పార్టీ నాయకులు జయసుధ, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, జెడియు నాయకులు ఎన్.సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వంగవీటి రంగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఉంటారు

- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు
- వంగవీటి మోహన రంగా ఆశయాలే ఎన్డీఏకూటమికి మార్గదర్శకం
- ప్రజల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన ప్రజానాయకుడు వంగవీటి మోహన రంగా





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి ని కాపు సంఘాలు, రాదా రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో రంగా వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు డాక్టర్ చదరవాడ అరవింద్ బాబు పోతుల శంకర్రావు పాల్గొని పట్టణంలోని పలు వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అభిమానుల చేతుల మీదుగా పులిహోర పంపిణీ, అన్నదాన కార్యక్రమం లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ప్రజా స్వామ్య విలువలకు, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన నాయకు డని పేర్కొన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్ప టికీ ప్రజల గుండెల్లో నిలిచిన అరుదైన నాయకుడు రంగా అని గుర్తు చేశారు. గత ఎన్నికలలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకు అండగా ఉండి, కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించ డానికి తోడ్పడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, కాపు సోదరులకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉంటుందన్నారు. కాపులు ఎన్నో త్యాగాలు చేశారని, వారికి తాను అండగా ఉంటానని, కాపులతో కలిసి నడుస్తానని చెప్పారు. ప్రజల సమస్యలపై రాజీపడని పోరాట తత్వమే రంగా అసలైన గుర్తింపని, అటువంటి పోరాట స్ఫూర్తినే నేడు ఎన్డీఏ కూటమి ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో విలువలు క్షీణిస్తున్న సమయంలో, రంగా ఆశయాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా వాటిని ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ నాయకుడిపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, జనసేనా పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు, రంగా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వర్ధంతి వేడుకలను విజయవంతం చేశారు.

# మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వెయ్యి మంది బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకాలు

– రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రెగడ రాజశేఖర్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి బాలికలను రక్షించే ఉద్దేశంతో మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత హెచ్‌పీవీ టీకాల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి అధ్యక్షులు ప్రెగడ రాజశేఖర్ తెలిపారు. శుక్రవారం వి.జె. జూనియర్ కాలేజి ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలువెల్లడించారు.ప్రభుత్వ, మున్సిపల్, ఎయిడెడ్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో చదువుతున్న 9 నుంచి 14 సంవత్సరాల లోపు బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించే క్వాడ్రివాలెంట్ హెచ్‌పీవీ టీకాను 2026 జనవరి 7న ఉచితంగా అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు వెయ్యి మందికి పైగా బాలికలకు టీకా వేయనున్నట్లు పేర్కొన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు నిమిషాలకు ఒక మహిళ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ ప్రమాదకర వ్యాధి నివారణకు రెండు మోతాదులుగా హెచ్‌పీవీ టీకా తీసుకోవడం అత్యంత అవసరమని వివరించారు. ఈ కార్యక్రమాన్ని సుమారు రూ.50 లక్షల వ్యయంతో, తల్లిదండ్రుల అనుమతితో పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రముఖ క్యాన్సర్ నిపుణులు, అనుభవజ్ఞులైన వైద్యులు, నర్సుల పర్యవేక్షణలో టీకా కార్యక్రమం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.భవిష్యత్తులో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించి మంగళగిరి నియోజకవర్గంలోని అర్హత కలిగిన ప్రతి బాలికకు హెచ్‌పీవీ టీకా అందించడమే లక్ష్యంగా రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి పనిచేస్తుందని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు ఈ అంశంపై అవగాహన పెంచుకొని తమ పిల్లలను ప్రాణాంతక వ్యాధి నుంచి కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రోటరీ క్లబ్ కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, ప్రాజెక్ట్ శక్తి చైర్మన్ ఇసునూరు అనిల్ చక్రవర్తి, ప్రాజెక్ట్ కార్యదర్శి గాజుల శ్రీనివాస్, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ చనుమోలు గోపాల్, రోటరీ సభ్యులు వడ్లమూడి శ్రీనివాస్, జొన్నాదుల బిక్షారావు తదితరులు పాల్గొన్నారు.

## కాల్వలో గుర్తుతెలియని మృతదేహం



**తెనాలి మేజర్ న్యూస్ :** పట్టణంలోని వైకుంఠపురం సమీపంలో పడమర కాల్వలో గుర్తుతెలియని మృతదేహం శుక్రవారం గుర్తించారు. త్రీ టౌన్ పోలీసులు మృతదేహం వెలికితీసి తెనాలి ప్రభుత్వ ఆస్పత్రికి మార్చురీకి తరలించారు. మృతుని వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉంటుందని నలుపు రంగు చెక్స్ అంగీ ధరించి ఉన్నాడని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు తెలిపారు. మృతదేహం అచూకి తెలిసినవారు త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## కాకాని శివాలయం హుండీ ఆదాయం రూ 71 లక్షలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శుక్రవారము ఉదయం కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా లాలాపేట గ్రూపు దేవస్థానముల సహాయకమీషనరు పెళ్లూరి సుభద్ర హాజరైనారు. శుక్రవారం ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 71 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.64 18,291/-లు, అన్నదానము హుండీ ద్వారా రూ.7,80,953/-లు, బంగారము 0.043.190 మి.గ్రా, వెండి 0.364.200 గ్రాములు, 3 అమెరికన్ డాలర్సు హుండీ ద్వారా ఆదాయము వచ్చినట్లు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపినారు. హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, కెనరాబ్యాంకు పెదకాకానిశాఖ మేనేజర్, సిబ్బంది, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు పర్యవేక్షించినారు.

## భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ తల్లి రెండవ వార్షికోత్సవం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండలంలోని బుచ్చయ్యపాలెం గ్రామంలో పోలేరమ్మ తల్లి దేవాలయ రెండవ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పోలేరమ్మ తల్లి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలను చేసి పసుపు,కుంకుమ,పట్టు చీరలు, గాజులను అమ్మవారికి భక్తితో సమర్పించారు. మహిళలు పొంగళ్ళను పొంగించి భక్తిని చాటుకున్నారు.పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొని పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలను చేశారు. ఆలయ పూజారి కొమ్మూరి వెంకట శర్మ పంచామృతాలతో పోలెరమ్మ తల్లికి అభిషేకాలు నిర్వహించారు.ఈపూజా కార్యక్రమాల్లో పరుచూరి పూర్ణచంద్రరావు,క్రాపా భద్రయ్య, శ్రీరామినేని వంశీ, పాలడుగు శ్రీధర్,శాఖమూరి సుబ్బారావు,చంద్ర నాగేశ్వరరావు,శ్రీరామినేని లక్ష్మణ చౌదరి, పరుచూరి వేణు, పరుచూరి శివరాం ప్రసాద్, పరుచూరి ప్రదీప్ తదితరులు పర్యవేక్షించారు. పోలేరమ్మ తల్లి వార్షికోత్సవంలో టిడిపి జిల్లా నాయకులు ఆర్తిమల్ల రమేష్, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, భాష్యం ఆంజనేయులు, మద్దినేని వెంకట సత్యనారాయణ, నంబూరు తులసిబాబు, మద్దినేని నరసింహారావు, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామగోపాలరావు, మక్కెన సాగర్, ఉన్నవ గంగాధర్, ఘట్టమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతీ యువకులకు 20 రకాల కోర్సుల్లో ఉచిత శిక్షణ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం, రావిపాడులో యువతీ యువకులకు 20 రకాల కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు పల్నాడు జిల్లా స్వయం ఉపాధి సంస్థ డైరెక్టర్ నీలోఫర్ తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి బ్యూటిషన్ కోర్సు, మగ్గం వర్క్, సెల్ఫోన్ రిపేర్ తదితర కోర్సులు ప్రారంభమవుతాయన్నారు. 19 నుంచి 50 సం. లోపు వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# పేద ప్రజల ఆశాజ్యోతి రంగా



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరం ఏటుకూరు రోడ్డు దర్గామణ్యం లో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి... నిరంతరం పేద ప్రజలకోసం శ్రమించిన నాయకుడు పేద ప్రజల కోసం నిరహార దీక్ష చేస్తూ రాక్షస ముష్కరుల చేతిలో అశువులు బాసిన వంగవీటి మోహన రంగా వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నిమ్మల వెంకట రమణ, జయదీప్, సోమి ఉదయ్, బాలకృష్ణ, ప్రెస్ బాలకృష్ణ, పవన్, బద్రి, వెంకట్, వెంకట సుబ్బారావు, ముకేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# మల్ల వోలు లో వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి జక్కా వాసు

**మాచవరం మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి వంగా వీటి మోహనరంగా 37వ వర్ధంతి మల్ల వోలు లో నిర్వహించడం జరిగిందని టిడిపి సీనియర్ నాయకులు జక్కా శ్రీనివాసరావు(వాసు) అన్నారు.



మల్ల వోలు లో మోహన్ రంగా విగ్రహం నకు గజ పూలమాల వేసి నివాళు లర్పించారు. కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బె తంచెర్ల యగం దర్, నార్ల.ఆంజనేయులు, గరికపాటి మోహనరావు, కూటమి నాయకులు తదితరలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటల పోటీలు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వీర్ బాల దివస్ కార్యక్రమం సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇరికేపల్లి, దుర్గా భవానీ కాలనీ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మ్యూజికల్ చైర్, ఫ్రాగ్ జంప్, పురుగుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు అంగన్వాడీ కార్యకర్తలు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు సుధారాణి, మాధురి, పద్మ, నాగలక్ష్మి చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి నియామకానికి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు

**కారంపూడి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా తనను నియమించిన సందర్భంగా వెంకటేశ్వర్లు బ్రహ్మారెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగిం చినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ ఆశయాలు, విధానాల ను ప్రజల్లో మరింత బలంగా తీసుకెళ్లేందుకు అంకి తభావంతో పనిచేస్తానని తెలిపారు. జిల్లా అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.



# కెవిపి కాలనీలో పోలీసుల తనిఖీలు

## - బైకులు, ఆటోలు సీజ్



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు వెస్ట్ డివిజన్ నగరం పాలెం పోలీస్ స్టేషన్ పరిధి కేవీపీ కాలనీలో శుక్రవారం ఉదయం పోలీసులు కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెస్ట్ డిఎస్పి కె. అరవింద్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది రౌడీషీటర్లు, అనుమానితుల గృహాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, 'త్రినేత్ర' మొబైల్ స్కానింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరికరాలను ఉపయోగించి అనుమానితుల వేలిముద్రలు, వాహనాల వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా 40 ద్విచక్ర వాహనాలు రెండు ఆటో లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించారు. తనిఖీల్లో పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, నగరంపాలెం సీఐ సత్యనారాయణ, ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరాలపాడు లో సీపీఐ 100 సంవత్సరాల వేడుకలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలంశీ కరాలపాడు గ్రామంలోని స్థానిక జెండా చెట్టు సెంటర్లో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు కాకర్ల కోటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తొలుత గ్రామంలోని ఎస్సీ కాలనీ చర్చి సెంటర్ వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కమ్యూనిస్టు పాటలు పాడుతూ పాదయాత్ర నిర్వహించారు. తిరిగి పాదయాత్ర జండా సెంటర్ వరకు సాగింది. అనంతరం అక్కడ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటుచేసిన సిపిఐ పార్టీ కార్యాలయాన్ని చల్లా చిన్నకోటిరెడ్డి ప్రారంభించారు. పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లైబ్రరీని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు, కరాలపాడు మాజీ సర్పంచ్ కాపర్తి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు బుర్రి రాధిక అధ్యక్షత వహించారు. ఈ బహిరంగ సభలో సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిపిఐ జిల్లా ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, నవులూరి యలమంద, కాకర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించిందన్నారు. నేటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని, అప్పటి నుంచి ఇప్పటి వరకు పేదల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమం చేసిందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. కరాలపాడు గ్రామంలో అన్ని వీధులలో సిపిఐ పార్టీ 100 వసంతాల వేడుకలకు సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా బుర్రి రాధిక, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, గురజాల ఏరియా కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కుమెరా వెంకట్రావు, మండల కార్యదర్శి అక్కెనపల్లి బాలయ్య, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు షేక్ కరీముల్లా, మాజీ మండల కార్యదర్శి షేక్ హసన్, మాచవరం మండల కార్యదర్శి నవులూరి యలమంద, పిడుగురాళ్ల మాజీ కార్యదర్శి కాకర్ల కోటేశ్వరావు, సిపిఐ నాయకురాలు డాక్టర్ విజయ, ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి ఏలియా, కరాలపాడు మాజీ సర్పంచ్ కాపర్తి వెంకటేశ్వర్లు తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రంగా సేవలు చిరస్మరణీయం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వంగవీటి మోహనరంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తెలిపారు పెదకాకాని మండలం తెలుగుదేశం - జనసేన పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం వంగవీటి మోహన్ రంగా 37 వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని మొయిన్ సెంటర్ లో వున్న రంగా విగ్రహానికి పూలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండలం తెలుగుదేశం - జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో--- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వంగవీటి మోహన్రంగా కి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడియాల మల్లికార్జున్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తాడి బోయిన వేణుగోపాల్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆలపాటి రాఘవ, వైఎస్ఆర్సిపి బీసీ నాయకులు కుక్కల రాంప్రసాద్, మేధావుల సంఘం అధ్యక్షులు రెడ్డి నాగేశ్వరావు, మండల గ్రీవెన్స్ అధ్యక్షులు పెండెం విజయబాబు, మండల రైతు విభాగం అధ్యక్షులు ఆరుదల బ్రహ్మం, వైసీపీ సీనియర్ నాయకులు యడ్లపల్లి రమేష్, మైనార్టీ నాయకులు షేక్ బషీద్, వైఎస్ఆర్సిపి మండల కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నరసరావుపేటలో 2వ రోజు నాలుగు పళ్ళ ఎడ్ల బలప్రదర్శన





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట సత్తెనపల్లి రోడ్ నందు గల డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు స్టేడియంలో అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన రెండవ రోజు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కలసి ఎడ్ల పోటీలను ప్రారంభించారు. మన జాతి సంపదను, సంస్కృతిని కాపాడుకోవ దంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలకమని, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షించాలని కోరారు. నాలుగు పళ్ళ విభాగం ఎద్దుల బల ప్రదర్శన పోటీలను తిలకించారు. రైతులకి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ పోటీలో నాలుగు పళ్ళు 25 జతలు పాల్గొన్నాయి. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కుటమి అంటేనే పశు సంపదను పోషించటం దశ దశలో మన తెలుగువారి యొక్క సాంస్కృతి సంప్రదాయాలని దేశవ్యాప్తంగా తెలియపరచడం నరసరావుపేట అభివృద్ధి తో పాటు రైతుకు సేవ చేసుకునే భాగ్యంగా రైతులు సంతోషంగా ఆనందంగా ఉండాలని ఈ బృహత్రా కార్యక్రమాన్ని ఐదు రోజుల నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, ఎం ఏ ఎం కాలేజ్ చైర్మన్ మెదరమెట్ల శేషగిరిరావు, వేములపల్లి నర్సయ్య, సుబ్బరాయుడు గుప్తా, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, నరసరావుపేట ప్రజానీకం ఈ కార్యక్రమాన్ని తిలకిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నాయకులు మరియు వేలాదిమంది రైతులు, క్రీడాభిమానులు, మరియు దాతలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ న్ని మర్యాదపూర్వకంగా కలిసిన ముంతాజ్



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ని జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు గా నూతనంగా ఎన్నికైన షేక్ ముంతాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. తనకి అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కష్టపడ్డ ప్రతి ఒక్క నాయకులకు అవకాశం కల్పించి మంచి మంచి పదవులు అందిస్తూ కుల,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నియోజకవర్గంలో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పదవులను మన నాయకులకు అందించామన్నారు. మీకు ఇచ్చిన పదవితో బాధ్యతాయుతంగా కష్టపడి పని చేసి పార్టీకి మరింత పేరు తీసుకురావాలని ముంతాజ్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, సొసైటీ చైర్మన్ ఏటుకూరు రత్నకుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబిరెడ్డి, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ రామగోపాల్ రావు, మాజీ ఎంపీపీ గల్ల బాబురావు, డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మైనారిటీ నాయకులు మస్తాన్ షరీఫ్, దిలీప్, మలాట్ రఫీ ముస్లిం మైనార్టీ పెద్దలు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

# సారస్ - మినీ భారత సాంస్కృతిక కళా సమ్మేళనంబ్రాండ్ అంబాసిడర్లనూ ఆహ్వానించాలికేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** సారస్ - మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంగా నిర్వహించడం జరుగుతుందని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు.సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ప్రదర్శన శాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కేంద్ర మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శన శాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనానికి పెద్ద ఎత్తున ప్రచారం జరగాలన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వివిధ రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలు, హస్త కళలు, చేనేతలు, ఆహార పదార్థాల రుచులను తెలుసుకోవాలని కోరారు. సారస్ కు మంచి బ్రాండింగ్ జరగాలని, పర్యావరణ హిత కార్యక్రమంగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ ఉపయోగించని వేడుకగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణ పట్ల కార్యాచరణ ఉండాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో వస్తారనే అంచనా ఉన్నందున అగ్ని ప్రమాదాలు జరగకుండాను, ట్రాఫిక్ రద్దీ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మొబైల్ నెట్వర్క్ సమస్య, వైఫై సమస్య ఉండరాదని అన్నారు. బ్రాండ్ అంబాసిడర్లను ఆహ్వానించాలిసారస్ - మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంగా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందుటకు క్రీడలతో పాటు వివిధ రంగాల్లో పేరు మోసిన వ్యక్తులు బ్రాండ్ అంబాసిడర్లుగా సందర్శించే విధంగా ఆహ్వానించాలని మంత్రి సూచించారు. ఉత్తమ, వినూత్న కళా ప్రదర్శనలు సారస్ లో భారత దేశ విభిన్న కళలు ఉట్టిపడే విధంగా కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని మంత్రి అన్నారు. వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు కొత్త ఆలోచనలకు అవకాశం కల్పించే ప్రదర్శనలు ఇచ్చే పరిస్థితీ ఉందని చెప్పారు. ఆహార శాలలు నవ రుచుల సమ్మేళనం కావాలిఏర్పాటు చేసే ఆహార శాలలలో (ఫుడ్ కోర్టు) ఆహార నాణ్యతలో రాజీ పడరాదని సూచించారు. నవ రుచుల సమ్మేళనం కావాలని, గ్రామీణ వంటకాలు, చిరుధాన్యాల రుచులు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యూ ఢిల్లీ నుండి పాల్గొన్న గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి స్వాతి మాట్లాడుతూ సారస్ లో మినీ భారత దేశం కనిపిస్తుందన్నారు. ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా ఉండే విధంగా చూడాలని కోరారు. స్వయం సహాయక సంఘాల ఉత్తమ ఉత్పత్తులను ప్రోత్సహించడం సారస్ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హాసన్ భాషా, గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి అమరేంద్ర ప్రతాప్ సింగ్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, సెర్ప్ అదనపు సి.ఇ.ఓ ఆర్.శ్రీరాములు నాయుడు, సెర్ప్ డైరెక్టర్ పద్మావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, డి.ఆర్.డి.ఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు

**-దాచేపల్లి లో సిపిఐ శత వార్షిక కార్యక్రమాలు.**
**-పలుచోట్ల సిపిఐ పతాకాల ఆవిష్కరణ.**

**దాచేపల్లి, (మేజర్ న్యూస్).** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆ పార్టీ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి అన్నారు .శుక్రవారం పార్టీ 101వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదట నారాయణపురం లోని సిపిఐ కాలనీలో అరుణ పతాకాన్ని మందపాటి రమణారెడ్డి ఆవిష్కరించారు.ఇరికేపల్లి లో పార్టీ అరుణ పతాకాన్ని భవనం వీరారెడ్డి . మండల కార్యాలయం వద్ద బస్టాండ్ సెంటర్లో అరుణ పతాకాన్ని లంక శాంతి, దాచేపల్లి పార్టీ కార్యాలయం వద్ద అరుణ పతాకాన్ని వేముల వెంకటరెడ్డి, కేసానుపల్లిలో అరుణ పతకాన్ని ఆనంద్ కుమార్ ,పి రోశయ్య కాలనీలో అరుణ పతాకాన్ని జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ ,నాగిరెడ్డి కమ్యూనిటీ హాల్ వద్ద అరుణ పతాకాన్ని పత్తిపాటి వెంకట నాగరాజు, ఎఐటియుసి అరుణ పతాకాన్ని కొమెరా వెంకటరావు లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణ రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ఆవిర్భవించిదన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని ప్రకటించిన పార్టీ సిపిఐ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో అనేకమంది పార్టీ కార్యకర్తలు నాయకులు జైలుకు వెళ్లినారని, 4,000 మంది కమ్యూనిస్టులు ప్రాణాలు త్యాగం చేశానన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో దేశంలో లక్షలాది ఎకరాలు సాగుభూమి, నివేశ స్థలాల పేదలకు పంచిందన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర కమ్యూనిస్టులకే ఉందన్నారు. కార్మికులు,




రైతులు విద్యార్థులు ,ఉద్యోగుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే వారి హక్కుల కోసం అనేక విజయాలు సాధించిందన్నారు. అంటరానితనానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల పోరాటం చేసిందన్నారు. కానీ నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశంలో మత ద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. ముస్లిం, క్రైస్తవ, ఆదివాసీలపై దాడులు పెరిగాయి అన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన నరేంద్ర మోడీ ఈ రోజున ఉన్న ప్రభుత్వ ఉద్యోగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు .ఉన్న ఉద్యోగాలు తీసివేస్తున్నరన్నారు. ఆంధ్రప్రదేశ్ కు రావలసిన విభజన చట్టంలోని అంశాలను ఎన్ డి ఏ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొమర వెంకటరావు టి.సత్యనారాయణ, ఎడ్ల భాస్కర్, పి వెంకట నాగరాజు, ఎం. సర్వయ్య, ఆనంద్ కుమార్ రామయ్య, నరసింహారావు, ప్రజానాట్యమండలి ఏరియా కార్యదర్శి శ్రీరాములు, నాసరయ్య, నాయక్ కొండలు, కృష్ణమూర్తి, సైదాను, ఎల్.శాంతి, రమణమ్మ, బేగములు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి ఆయన తెగువ పోరాటం స్ఫూర్తిదాయకం రంగాకు ఘన నివాళులర్పించిన-తూర్పు ఎమ్మెల్యే నసీం

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన వంగవీటి రంగా ప్రజాదరణ పొందిన నేత అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం గుంటూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. తొలుత గుంటూరు తూర్పు శాసన సభ్యుల వారి కార్యాలయంలో రంగా చిత్రపటానికి, నెహ్రూనగర్, శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్డులో విగ్రహాలకు ఎమ్మెల్యే నసీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాదవబజారులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరై స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నిరుపేదల కోసం తన జీవితాంతం పోరాడిన నేత రంగా అని కొనియాడారు. రాజకీయ, సేవా రంగాల్లో ఎన్జీ రంగా సేవలు నిరుపమానమని పేర్కొన్నారు. వంగవీటి రంగా అంటే కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, లక్షలాది మంది అణగారిన వర్గాల ఆశల వారధి అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచారన్నారు. కార్పొరేటర్గా, ఎమ్మెల్యేగా ఆయన ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన చూపిన తెగువ, పోరాట పటిమ నేటి



యువ నాయకులకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ దేగల ప్రభాకర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజా మాస్టార్, జనసేన కార్పొరేటర్ ఆనంద్ సాగర్, ఉమా శంకర్, శనక్కాయల రాజకుమారి, ఎరగోపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి రంగా



### వైసిపి ఆధ్వర్యంలో రంగా వర్ధంతి కార్యక్రమం

**దాచేపల్లి, (మేజర్న్యూస్).** పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి,వారి కోసం నిరంతరం పాటు పడిన వ్యక్తి దివంగత వంగవీటి మోహన రంగా అని వైసిపి నాయకులు కొనియాడారు.వంగవీటి మోహన రంగా 37 వ వర్ధంతి కార్యక్రమం వైసిపి ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా దాచేపల్లి వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మొదట రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తన జీవితం అంతా పేద వర్గాల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని, చివరికి వారి కోసం నిరాహారదీక్ష చేస్తున్న వ్యక్తి ని దారుణం గా అంతమొందించారని, ఇప్పటి వరకు ఇలాంటి నాయకులు ఎవరూ లేరని నాయకులు పేర్కొన్నారు.కాపుల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని ఆయన ఆశయ సాధన కోసం ముందుకు వెళ్తామని నాయకులు ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమం లో నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, దాచేపల్లి జెడ్పీటిసి మూలగొండ్ల కృష్ణ కుమారి ప్రకాష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కోట కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మునగా రమాదేవి పున్నారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ టామటా సుభాని, సీనియర్ నాయకులు మందపాటి రమేష్ రెడ్డి, షేక్ జాకీర్ హుస్సేన్, మునగా శ్రీను, కొప్పుల రవి కుమార్, వైస్ చైర్మన్ కొమరాబత్తిన అన్నపూర్ణ విజయ్ , షేక్ సత్తార్, ముడి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విభిన్న ప్రతిభావంతులకు స్పెషల్ గ్రీవెన్స్

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** విభిన్న ప్రతిభావంతులు, హిజ్రలు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం విభిన్న ప్రతిభావంతులకు స్పెషల్ గ్రీవెన్స్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి, ఇన్ ఛార్జ్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు డి.దుర్గా భాయి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రతీ నెల 4వ శనివారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవన్స్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని చెప్పారు. జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పెషల్ గ్రీవన్స్ కు హాజరై వారి సమస్యల్ని పరిష్కరించుకోవాలని కోరారు.

## మాచవరంలో సిపిఐ శతజయంతి వేడుకలు... నవులూరి ఎలమంద



**మాచవరం, మేజర్ న్యూస్** సిపిఐ పార్టీ 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా మాచవరంలో శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ మండల అధ్యక్షులు నవ్వులూరి ఎలమంద ఆధ్వర్యంలో సత్రం స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన సిపిఐ జెండాను సీనియర్ సిపిఐ నాయకులు కాకర్ల కోటేశ్వరరావు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడేది కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని అదే సిద్ధాంతంతో గత వంద సంవత్సరాలుగా పార్టీ ముందుకు కొనసాగుతుందని రానున్న కాలంలో కూడా ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తామని ఎలమంద అన్నారు ఈ కార్యక్రమంలో షేక్ మీరాభి సైదారావు కోటేశ్వరరావు బాలయ్య మస్తాన్వలి తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## రంగాను స్ఫూర్తిగా తీసుకొని పేదలకు సేవ చేయాలి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సుంకర రఘుపతిరావు



మంగళగిరి, మేజర్ న్యూస్:రంగాను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అభిమానులు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సుంకర రఘుపతి రావు అన్నారు. మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37 వ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద గల విఎం రంగా విగ్రహానికి ఆయన కాపు సంఘ నాయకులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుంకర రఘుపతిరావు మాట్లాడుతూ...పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం రంగా అహర్నిశలు కష్టపడి పని చేశారని తెలిపారు. అదే విధంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, రంగా అభిమానులు పేదలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రంగా ఒక వ్యక్తి కాదు మహోన్నత శక్తి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు బాణాల నాగేశ్వరరావు, బత్తుల గణపతి నాయుడు, ఇండ్ల సత్యం, యువ న్యాయవాది సుంకర చరణ్, బాణాల మోహన్ సాయి, సుంకర సత్య, సుంకర లక్ష్మణ్, ఎర్రోజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరసన దీక్షను అడ్డుకోవడం సమంజసం కాదు
## ఏఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని రైతులకు అండగా శాంతియుతంగా రిలే నిరసన దీక్ష చేస్తుంటే కూటమి ప్రభుత్వం బెదిరిస్తూ దాడులకు తెగబడుతుందని ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు దుయ్యబట్టారు. 180 వ రోజుకు చేరిన రిలే దీక్ష సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ సమీకరణ పేరిట అమరావతి రాజధాని రైతులను మభ్యపెట్టి లేనిపోని ఆశలు కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మోసం చేయాలని చూస్తే ఊరుకోబోమని, రైతుల భూములు ఆక్రమించి అన్లైన్లో రియల్ ఎస్టేట్ పేరిట వ్యాపారం చేయడం సమంజసం కాదని జెకెఆర్ ఆరోపించారు. ల్యాండ్ పూలింగ్ పేరిట ఎకరం భూమిలోనే 25 సెంట్లు భూమి అభివృద్ధి చేసి రిటర్న్ ఇస్తానని పదేళ్ల క్రితం తీసుకున్న భూములు నేటికీ అభివృద్ధి చేయకపోవడం ఆయన మోస పూర్తి విధానాలకు నిదర్శమని జంజనం కోటేశ్వరరావు విమర్శించారు. ప్రధానంగా అభివృద్ధి చేసిన ప్రాంతంలో 1250 గజాల భూమి, కోటి రూపాయలు, రైతు కూలీలకు పదివేల జీత భత్యం అందించల ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు పన్నిన ప్రజల పక్షాన ప్రజలతో కలిసి ఏఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

## రాజకీయ శక్తి వంగవీటి మోహన రంగా
## శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** రాజకీయ శక్తి వంగవీటి మోహన రంగా అని, రాజకీయాలకతీతంగా ఆయనకు అభిమానులు ఉన్నారని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు శుక్రవారం పార్టీ కార్యాలయంలోనూ పట్టణంలోని మన చోట్ల ఉన్న రంగా విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వడ్లవల్లి సెంటర్ లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులు అర్పిచారు. క్రొద్దిసేపు మౌనం పాటిస్తూ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగాస్ఫూర్తి తోనే మాలాంటి వాళ్లకు ఎంతో మంది రాజకీయాల్లోకి వచ్చామన్నారు. ఆయన ఆశయాల కొనసాగింపుతోనే రంగాకు మనం అందించే నివాళి అన్నారు. అనంతరం పేదవారికి చీరలు పంపిణీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు, కూటమి నాయకులు రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి : ఎమ్మెల్యే నసీర్.



**గుంటూరు, జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన వంగవీటి రంగా ప్రజాదరణ పొందిన నేత అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం గుంటూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. తొలుత గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో రంగా చిత్రపటానికి, నెహ్రూనగర్, శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్డులో విగ్రహాలకు ఎమ్మెల్యే నసీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాదవబజారులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హాజరై స్వయంగా అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నిరుపేదల కోసం తన జీవితాంతం పోరాడిన నేత రంగా అని కొనియాడారు. రాజకీయ, సేవా రంగాల్లో ఎన్జీ రంగా సేవలు నిరుపమానమని పేర్కొన్నారు. వంగవీటి రంగా అంటే కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, లక్షలాది మంది అణగారిన వర్గాల ఆశల వారధి అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచారన్నారు. కార్పొరేటర్గా, ఎమ్మెల్యేగా ఆయన ఎదిగిన తీరు స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఆయన చూపిన తెగువ, పోరాట పటిమ నేటి యువ నాయకులకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ డేగల ప్రభాకర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజా మాస్టార్, జనసేన కార్పొరేటర్ ఆనంద్ సాగర్, ఉమా శంకర్, శనక్కాయల రాజకుమారి, ఎరగోపు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంగా విగ్రహ ఆవిష్కరణ వెంగలాయపాలెం



**(గుంటూరు రూరల్), మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెం ప్రధాన రహదారిపై స్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోహన రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు భారీ ర్యాలీ జరిపారు. వంగవీటి మోహన రంగా భౌతికంగా మన మధ్య లేకపోయినా అందరి గుండెల్లో ఉన్నాడని పలువురు నేతలు కొనియాడారు. ఆయన వర్ధంతి రోజు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం, ఆయన్ని తలుచుకోవడశీ శుభ పరిణామం అన్నారు. ఆయన పేద, బడుగు, బలహీన వర్గాల కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు అని కొనియాడారు. ఆయన హత్య సంఘటన జరిగిన అనంతరం గుంటూరు తో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలో కొన్ని నెలల పాటు కర్ఫ్యూ విధించటం జరిగిందని ఈ సందర్భంగా కొందరు గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జనసేన పార్టీ నాయకులు కిలారి వెంకట రోశయ్య, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్, టిడిపి నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, వెంగలయపాలెం గ్రామ సర్పంచ్ నల్ల పార్టీ లలిత కుమారి, ఏటుకూరు గ్రామ మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య, జనసేన పార్టీ నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, గుంటూరు రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం సురేష్, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉమా, కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ, చింతా రేణుక రాజు, ఉప్పు వెంకట రత్తయ్య, లాలుపురం శీను మాస్టారు, చల్లావారిపలెం జనసేన పార్టీ అధ్యక్షులు సూద పిచ్చయ్య, వెంగళపాలెం గ్రామ జనసేన పార్టీ యువకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ సభ్యులను వంగవీటి రాధ కృష్ణ అభినందించారు.

# ఘనంగా వంగవీటి మోహన రంగా వర్ధంతి

వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న.... అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** వంగవీటి మోహన రంగా వర్ధంతి సందర్భంగా గుంటూరు పట్టణంలోని గోరంట్ల రోడ్డులో రాధా రంగా మిత్రమండలి ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి. మురళీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పేద,బడుగు, బలహీన వర్గాల ఉన్నతి కోసం వారి సంక్షేమం కోసం,వారి సామాజిక న్యాయం కోసం సైతం తన ప్రాణాలను లెక్కచేయకుండా ప్రాణత్యాగం చేసిన ధైర్యశాలి వంగవీటి మోహన రంగా అని కొనియాడారు. ఆశయాలను ప్రతి ఒక్కరు కూడా ముందుకు తీసుకువెళ్లాలని, వైయస్ రాజశేఖర్ రెడ్డి సహాయ సహకారాలతో రాజకీయాలలో తనకంటూ ఒక చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కూడా బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం పరితపిస్తున్న నాయకుడని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలికొత్తపేట సిఐ ఎం వీరయ్య

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కొత్తపేట సిఐ ఎం వీరయ్య తెలిపారు. శుక్రవారం కొత్తపేట పరిధిలోని నారాయణ కళాశాలలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి పోస్టర్లను అవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐ వీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దన్నారు. డ్రగ్స్ అలవాటుగా మారితే వారి జీవితాలు నాశనం అవుతాయన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, విద్యార్థులను చైతన్యవంతుల్ని చేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని సిఐ తెలిపారు. గంజాయి డ్రగ్స్ సేవించినా సరఫరా చేసిన అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో , ఎస్ ఐ లు డి రమేష్, ఎం హనుమంతరావు, పి సుబ్బారావు, ఎన్ రవి , కిరణ్ రెడ్డి, కళాశాల లెక్చరర్లు , పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దొంగిలించిన సెల్ ఫోన్ లను బాధితులకు అందించిన ఎస్పీ




**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** పోగొట్టుకున్న మరియు దొంగిలించబడిన సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అందజేశారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో, సుమారు రూ. 53 లక్షల విలువైన 265 పోగొట్టుకున్న / దొంగిలించబడిన సెల్ఫోన్లను గుంటూరు జిల్లా ఎస్పీ బాధితులకు అందజేశారు. ఇప్పటి వరకు సుమారు రూ. 7 కోట్ల 53 లక్షల విలువైన మొత్తం 3,769 మొబైల్ ఫోన్లను విజయవంతంగా రికవరీ చేసి బాధితులకు అందజేసినారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూడ సెల్ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఫిర్యాదుల ఆధారంగా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్లను గుర్తించి సంబంధిత బాధితులకు అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 7.53 కోట్ల విలువైన 3,769 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే పోలీస్ హెల్ప్లైన్ నెంబర్ 8688831574, లేదా సి ఈ ఐ ఆర్ వెబ్సైట్, లేదా జిల్లా సైబర్ సెల్, లేదా సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. నేటి రోజుల్లో సెల్ఫోన్లను ఉపయోగించి సైబర్ నేరగాళ్లు అధిక లాభాలు, ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు వంటి ఆశలు చూపుతూ ప్రజలను మోసం చేసి వారి బ్యాంక్ ఖాతాల నుండి నగదు దోచుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే వాటిని బ్లాక్ చేసి సమీప పోలీస్ స్టేషన్లో గానీ, లేదా జాతీయ సైబర్ భద్రత టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సెల్ఫోన్ల రికవరీలో విశేషంగా కృషి చేసిన ఐటీ కోర్ సీఐ నిషార్ భాష, కానిస్టేబుళ్లు శ్రీధర, మానస, ఇమామ్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ కరీముల్లా లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పట్టణంలోని పలు వంగవీటి రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

## – మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాపు సోదరులతో కలిసి శుక్రవారం పట్టణంలోని గుంటూరు రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు ,బరంపేట రిక్షా సెంటర్, స్థానిక 20వ వార్డు ఎస్ఎస్ఎన్ కళాశాల కాలేజ్ వద్ద మరియు ఏంజెల్ టాకీస్ వద్ద ఉన్న దివంగత నేత శ్రీ వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షపాతి దివంగత నేత వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐదు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించామని, పెత్తం దారి వ్యవస్థ పై పోరాటం చేసి , పేదల గొంతుకై అనేక పోరాటాలు చేసిన వంగవీటి మోహన రంగా తెలుగుదేశం పార్టీ పెత్తందారి ,దురహంకారానికి బలి కాబడ్డారని, ఆయన చనిపోయి 37 సంవత్సరాలైనా ఆయన కున్న ప్రజాధరణ ఇప్పటికీ ఏ నాయకుడికి లేదని, ఆయన చనిపోయిన సంవత్సరం తర్వాత వచ్చిన ఎన్నికల్లో కాపు సామాజిక వర్గం ఒంటరిగా పోటీ చేసి టిడిపిని ఓడించిందని, ఇప్పటికీ ,ఎప్పటికీ వంగవీటి మోహన రంగా కాంగ్రెస్ పార్టీకి ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరియు రాజశేఖర్ రెడ్డి కి అప్పుడే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వంగవీటి మోహన్రంగా కి గౌరవం ఇచ్చే దానిలో మొదటి స్థానంలో ఉంటుంద ని, నరసరావుపేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆరు సెంట్ల స్థలంలో 40 లక్షల వ్యయంతో నిర్మించిన కాపు ఆరాధన క్షేత్రం కాపు సోదరులకు ఉపయోగపడుతుందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాపుల మీద విపరీత మైన దాడులు జరుగుతున్నాయని, నరసరావుపేట లో బత్తిన నాగేశ్వరరావు మీద దాడి ఘటన మరియు కోటప్పకొండ లో ఉద్యోగం చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి సిహెచ్ నాసరయ్య మరణం కూటమి ప్రభుత్వ తప్పిదాలని, నాసరయ్య మృతి ఘటనపై వారి భార్య ఫిర్యాదు చేసినా, వారిపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.కాపు సామాజిక వర్గం అండతో గెలిచిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎందుకు కాపులపై జరుగుతున్న దాడులను ఖండించడం లేదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ హయాంలో కాపు సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని కాపుల అండతో గెలిచిన ఈ ప్రభుత్వం కాపు సోదరులపై దాడులకు పూనుకుంటుందని, ఈ ప్రభుత్వానికి ఇస్తున్న మద్దతుపై కాపు సోదరులు పునరాలోచన చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట పట్టణ అధ్యక్షులు షేక్ కరీముల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్, అచ్చి శివకోటి మరియు నిడమానూరి సురేంద్ర, నరసరావుపేట మండల కన్వీనర్ తన్నీరు శ్రీను, నాగం ఆంజనేయు లు, రెండవ వార్డ్ ఇంచార్జి తిప్పరయ్య మరియు పట్టణ కాపు సంఘ నాయకులు ఏలూరి ప్రసాద్, షేక్ రెహమాన్, యూత్ అధ్యక్షులు కె మణింద్ర రెడ్డి, కాపు నాయకులు కుప్పల శ్రీనివాస రావు, పుల్లంశెట్టి శ్రీను, ఢిల్లీ నాయుడు,, కోటయ్య, పి మల్లి, సుబ్బారావు, కోసూరి రవి, సాంబశివ రావు ,కందుల ఎజ్రా, ,పెద్ద బుజ్జి, జమ్ముల రాధా, తురక నాగుల్ మీరా, కోటా చిన్నబాబు, మొగలి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట లో సిపిఐ పార్టీ శత వార్షికోత్సవాలు







**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణం లోని సిపిఐ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవ సందర్భంగా సిపిఐ కార్యాలయం వద్ద కేక్ ని కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాసా రాంబాబు, ఏరియా కార్యదర్శి చక్ర వరం సత్యనారాయణ రాజు మాట్లాడుతూ నర్సరావుపేట నియోజకవర్గంలో నాటి నుండి నేటి వరకు ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు చేసిందని అమరవీరుల స్ఫూర్తిగా రానున్న కాలంలో ఈ ప్రాంత అభివృద్ధికి సిపిఐ పార్టీ కృషి చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలనిపిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాల్ని ప్రతిఘటించాలని వారన్నారు. నరసరావుపేట ప్రాంతంలో అనేక కాలనీలను భూసంస్కరణను పంపిణీ అమలు చేసిందని అనేకమంది పేదలకి ఇళ్ల స్థలాలు కాలనీ లను ఏర్పాట్లు సిపిఐ ఎనలేని కృషి చేసిందని మౌలిక వసతులు కల్పించడంలో పోరాటాలు చేసింది. సమ సమాజ స్థాపన కోసం ఆర్థిక అసమానతలు లేని కులం లేని మతం లేని ఆర్థిక దోపిడీ లేని వ్యవస్థ కోసం పోరాటాలని కొనసాగిద్దామని వారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండలు కార్యదర్శి అంజిరెడ్డి, కోయి శ్రీను, సిపిఐ నాయకులు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, రమేషు, యు రాజు, సుబ్బారావు, చింత శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఆఫర్ లెటర్ తో మోసం, ఐదు లక్షలు రూపాయలు వసూలు

**తాడికొండ మేజర్ న్యూస్ :** ఎంత చదివినా ఏమి చదువుకున్న ఏమి లాభం ఎక్కడో ఒకచోట నిరుద్యోగులు మోసపోతూనే ఉన్నారు. ఉద్యోగాలు వస్తాయని ఆశతో అక్కడ ఇక్కడ అప్పుచేసి తల్లిదండ్రుల నగలు తాకట్టు పెట్టి, లేదా పొలాలను తాకట్టు పెట్టి, డబ్బులు తీసుకొచ్చి నకిలీ గాళ్ళకు అప్పజెప్పి మోసపోతున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. అదేవిధంగా తాడికొండ మండలం రావిళ్ళ గ్రామంలో ఒక నకిలీ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక వ్యక్తిని మోసం చేసి నా సంఘటన శుక్రవారం నాడు మోసపోయిన వ్యక్తి పోలీస్ వారికి ఫిర్యాదు చేయడంతో బయటకు తెలిసినది. తాడికొండ మండలం రావెల గ్రామవాసి అయిన విలేటి నాగచైతన్య 27 సంవత్సరాలు, అతనికి మైలా బత్తుల బాబు మహేష్, బాలరాం, నంద అనువారు ముగ్గురు హైదరాబాదులోని ఎంఎన్ సొల్యూషన్ అనే సాఫ్ట్వేర్ కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా ఉద్యోగం ఉన్నదని తెలియజేసి నాగచైతన్య వద్ద నుండి ఐదు లక్షలు తీసుకొని ఒక ఆఫర్ లెటర్ ఇవ్వటంతో, ఆఫర్ లెటర్ తీసుకొని నాగచైతన్య హైదరాబాద్ వెళ్లి ఎం ఎన్ సొల్యూషన్ సాఫ్ట్వేర్ కంపెనీ వారిని కలవగా, అది నకిలీ ఆఫర్ లెటర్ అని తెలియడంతో నాగచైతన్య మోసపోయానని తెలుసుకొని ముగ్గురుని తన డబ్బులు ఇవ్వమని అడగగా బెదిరిస్తూ ఉన్నారని పోలీసు వారికి ఫిర్యాదు చేశారు. తాడికొండ పోలీసు వారు ఫిర్యాదు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలియజేశారు. నిరుద్యోగులు ఇలాంటి వారి పట్ల జాగ్రత్తగా అప్రమత్తతో ఉండాలి.